Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 216 విశాఖపట్నం, 09 జూన్ 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

# అక్షర శిల్పి రామోజీ కి ఘన నివాళి



హైదరాబాద్: చెరుకూరి రామోజీరావు ఈనాడు మార్గదర్శి గ్రూపు సంస్థల అధినేత. తెలుగు దినపత్రిక ఈనాడుకు వ్యవస్థాపకుడు, ప్రధాన సంపాదకుడు, ప్రచురణ కర్త. మార్గదర్శి చిట్‌ఫండ్, ప్రియా ఫుడ్స్, కళాంజలి మొదలగు వ్యాపార సంస్థల అధినేత. రామోజీరావు స్థాపించిన రామోజీ గ్రూపు ఆధీనంలో ప్రపంచంలోనే అతిపెద్ద సినిమా స్టూడియో రామోజీ ఫిల్మ్ సిటీ ఉంది. 2016లో భారత ప్రభుత్వం అతనిని దేశ రెండో అత్యున్నత పురస్కారమైన పద్మవిభూషణ్ తో సత్కరించింది.

**కుటుంబ నేపథ్యం ఇదీ**


రామోజీరావు కృష్ణా జిల్లా పెదపారుపూడిలో 1936 నవంబరు 16న రైతుకుటుంబంలో జన్మించాడు. తల్లి వెంకటసుబ్బమ్మ, తండ్రి వెంకట సుబ్బారావు. రామోజీరావు పూర్వీకులు పామర్రు మండలంలోని పెరిశేపల్లి గ్రామానికి చెందినవారు. అతని తాత రామయ్య కుటుంబంతో పెరిశేపల్లి నుంచి పెదపారుపూడికి వలస వచ్చాడు. రామోజీరావు తాత మరణించిన 13 రోజులకు జన్మించాడు.

## ఆదివారం రామోజీరావు అంత్యక్రియలు



హైదరాబాద్: ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు అంత్యక్రియలను ఆదివారం అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు.

రామోజీ ఫిల్మ్ సిటీలో ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య అంత్యక్రియలు చేయనున్నారు. ఆయన పార్థివదేహాన్ని ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో అభిమానులు, ప్రముఖుల సందర్శనార్థం ఉంచారు. శనివారం ఉదయం రామోజీరావు అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే.





దానితో అతని జ్ఞాపకార్థం తల్లిదండ్రులు రామయ్య అన్న పేరు పెట్టారు. ఇతనికన్నా ముందు ఇద్దరు అక్కలు ఉన్నారు. పెద్దక్క పేరు రాజ్యలక్ష్మి, చిన్నక్క పేరు రంగనాయకమ్మ.

**బాల్యం, విద్యాభ్యాసం, వివాహం (1937 - 1961)**

ఇతని కుటుంబానిది శ్రీ వైష్ణవ నేపథ్యం. తల్లి చాలా భక్తిపరురాలు, ఆచారవంతురాలు కావడంతో చిన్నతనంలో ఇతనికీ భక్తి, శుచి అలవడింది. లేకలేక పుట్టిన మగసంతానం కావడంతో రామోజీని చాలా ముద్దుచేసేవారు. పెద్దక్క పెళ్ళిచేసుకుని వెళ్ళిపోయినా చిన్నక్క రంగనాయకమ్మతో సాన్నిహిత్యం ఉండేది. ఇంట్లో తల్లికి ఇంటిపనుల్లో, వంటలో సహాయం చేసే అలవాటూ ఉండేవి. రామయ్య అన్న తన పేరు నచ్చక ప్రాథమిక పాఠశాలలో చేరేప్పుడే స్వంతంగా "రామోజీ రావు" అన్న పేరును సృష్టించుకుని, తానే పెట్టుకున్నాడు. ఆ పేరే జీవితాంతమూ కొనసాగుతోంది. రామోజీరావు 1947లో గుడివాడలో పురపాలకోన్నత పాఠశాలలో 8వ తరగతిలో చేరాడు. 1957లో ఆరవ ఫారం అక్కడే పూర్తిచేసుకుని, గుడివాడ కళాశాలలో ఇంటర్, బీఎస్సీ చదివారు. 1961 ఆగస్టు 19న రామోజీరావుకు, పెనమలూరుకు చెందిన తాతినేని వెంకట సుబ్బయ్య, వాణీదేవిల రెండవ కుమార్తె రమాదేవితో వివాహం జరిగింది. రమాదేవి అసలు పేరు రమణమ్మ కాగా పెద్దలు పెట్టిన పేరు నచ్చక అలా మార్చుకుంది. రామోజీరావుతో భార్య వైపు బంధువుల్లో చిన్న బావమరిది తాతినేని వెంకట కృష్ణారావు మార్గదర్శి చిట్ ఫండ్స్ సంస్థలో (మిగతా 2లో)

# నేడు మోదీ ప్రమాణస్వీకారం



లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి సంపూర్ణ మెజారిటీ రాకపోయినప్పటికీ.. ఎన్డీయే పక్షనేతగా ఎన్నికైన మోదీ రేపు (ఆదివారం) భారత ప్రధానిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచి మొత్తం 50కి పైగా దేశాల నాయకులు నరేంద్ర మోదీకి అభినందనలు తెలియజేశారు. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగు పరచుకుందామంటూ తమ ఆకాంక్షలు తెలిపారు. కానీ పొరుగుదేశం పాకిస్థాన్ మాత్రం మోదీకి అభినందనలు తెలపలేదు. ఇంతవరకు స్పందించలేదు. దీంతో ఈ పరిణామం ఇరు దేశాల బంధాలను ఏవిధంగా ప్రభావితం చేయనుందనే ఆసక్తికర చర్చలు కూడా తెరపైకి వచ్చాయి.

ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విదేశాంగ శాఖ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భారత్ సహా అన్ని పొరుగు దేశాలతో సహకార సంబంధాలను కోరుకుంటున్నట్లు ఆ దేశ విదేశాంగ కార్యాలయం శుక్రవారం వ్యాఖ్యానించింది. ఇరుదేశాల మధ్య శతాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న జమ్మూకశ్మీర్ వివాదం సహా అన్ని సమస్యల పరిష్కారం కోసం నిర్మాణాత్మక చర్చలకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపింది. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కోరుకుంటున్నట్టు పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి ముంతాజ్ బలోచ్ చెప్పారని 'డాన్' పత్రిక పేర్కొంది. (మిగతా 2లో)

## ఆర్థిక శాఖపై సీఎస్ సమీక్ష



**అమరావతి:** ఆంధ్ర ప్రదేశ్ సీఎస్‌గా బాధ్యతలు స్వీకరిం చిన సీనియర్ ఐఏఎస్ అధికారి నీరభ్ కుమార్ ప్రసాద్.. ఇక, వెంటనే తన పనిపై ఫోకస్ పెట్టారు. శనివారం నచివాలయంలో ఆర్థిక శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆర్థిక శాఖ ఉన్నతాధికారి సత్యనారాయణ సహా ఇతర అధికారులు హాజరయ్యారు. ఏపీ ఆర్థిక స్థితి గతులపై కీలకంగా చర్చ సాగింది.. అయితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వెంటనే నివేదిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ సీఎస్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.. సహచర అధికారులు సిబ్బందితో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు.. ప్రభుత్వ ప్రాధాన్యాలకు అనుగుణంగా తన పని ఉంటుంది.. మంచి చేసేలా కృషి (మిగతా 2లో)

# ఏపీలో మహిళలకు ఉచిత బస్సు అమలు



ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరుతోంది. ఈ నెల 12న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు ఇప్పుడు కొత్త ప్రభుత్వానికి సవాల్ గా మారుతున్నాయి. సూపర్ సిక్స్ తో పాటుగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ముందుగా రాష్ట్ర ఆర్ధిక పరిస్థితి పైన కసరత్తు జరుగుతోంది. ఇదే సమయంలో మహిళలకు ఉచిత బస్సు హామీ అమలు పైన ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది.

ఏపీలో అమలు దిశగా తెలంగాణ, కర్ణాటక తరహాలోనే ఏపీలోనూ ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని టీడీపీ హామీ ఇచ్చింది. పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల్లో ఇది ఒకటిగా ఉంది. ఇప్పుడు ప్రభుత్వం కొలువు తీరుతోంది. ఇచ్చిన హామీల్లో వెంటనే అమలు చేసే అవకాశం ఉన్న వాటి పైన ఆరా తీస్తున్నారు. అందులో భాగంగా కర్ణాటక, తెలంగాణలో ఈ పథకం అమలు ద్వారా ప్రభుత్వ ఖజానా పైన పడుతున్న భారం, లాభ - నష్టాల పైన ఫోకస్ చేసారు. ఏపీలో ఆర్టీసి ప్రభుత్వంలో విలీనం అయింది. ఇక..రోజు వారీ బస్సుల్లో మహిళల ప్రయాణ వివరాల పైన నివేదిక కోరారని సమాచారం.

**అధికారుల కసరత్తు**

ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు (మిగతా 2లో)

## నితీష్ కుమార్ పార్టీకి రెండు కేబినెట్ పదవులు



న్యూఢిల్లీ: ప్రధాని మోడీ నేతృత్వంలో కొలువుతీరనున్న కొత్త ప్రభుత్వంలో జనతాదళ్ (యునైటెడ్)కి రెండు కేబినెట్ పదవులు లభించనున్నాయి. పార్టీకి చెందిన ఇద్దరు సీనియర్ నేతలు లలన్ సింగ్, రామ్‌నాథ్ ఠాకూర్‌ల పేర్లను ప్రతిపాదించినట్లు శనివారం సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎన్‌డిఎ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని, ఆదివారం ప్రధాని మోడీ ప్రమాణస్వీకారం అనంతరం కేబినెట్ పదవులు నిర్ణయించనున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి.

లలన్ సింగ్ బీహార్‌లోని ముంగర్ లోక్‌సభ స్థానం నుండి గెలుపొందగా, రామ్‌నాథ్ ఠాకూర్ రాజ్యసభ ఎంపిగా ఉన్నారు. రామ్‌నాథ్ ఠాకూర్ బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ కుమారుడు. కర్పూరి ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారత రత్న ప్రకటించింది.

లోక్‌సభ ఎన్నికల్లో 12 సీట్లు గెలుచుకున్న జెడియు రెండు కేబినెట్ పదవులను కోరినట్లు (మిగతా 2లో)

## 6000 లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకర్‌ను అందించిన ఆర్ఐఎన్ఎల్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం అగనంపూడి లోని జివిఎంసి వాటర్ పంప్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో గాజువాక, రిహాబిలిటేషన్ (ఆర్‌హెచ్) కాలనీలలో తాగునీటి సరఫరా కోసం విశాఖపట్నంలోని అగనంపూడి గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి)కి ఆర్ఐఎన్ఎల్ కార్పొరేట్ ఎన్విరాన్‌మెంట్ రెస్పాన్సిబిలిటీ చొరవ విశాఖ ఉక్కు కర్మాగారం 6000 లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకర్‌ను అందించింది.

ప్రవీణ్ కుమార్, సీజీఎం (సర్వీసెస్) ఆర్ఐఎన్ఎల్ తరపున వాటర్ ట్యాంకర్ తాళాలను బి. సన్యాసి నాయుడు, జోనల్ కమిషనర్, (జోన్-6) జీవీఎంసీకి అందించారు, జీవీఎంసీ తరపున వాటర్ ట్యాంకర్‌ను బి. సన్యాసి నాయుడు, జోనల్ కమిషనర్, (జోన్-6) జీవీఎంసీ అందుకున్నారు.

నీరు ఒక ప్రాథమిక మానవ అవసరం మరియు స్వచ్ఛమైన త్రాగునీటిని పొందడం అనేది ఆరోగ్యకరమైన జీవితం కోసం ఒక అవసరం. . వనరులు లేదా కలుషిత/ఫ్లోరినేటెడ్ భూగర్భ జలాలు లేదా క్షీణించిన భూగర్భ జల స్థాయిలతో, నీటి కొరతతో చాలా గ్రామాలకు సురక్షితమైన తాగునీరు అందడం లేదు.

విశాఖపట్నంలోని ఇతర గ్రామాలలో పరిసర గ్రామాలకు మంచినీటిని అందించడంలో, . ఆరోగ్య అవసరాలను తీర్చడానికి మరియు తద్వారా పరిసర ప్రాంతాల ప్రజల యొక్క జీవన నాణ్యత మెరుగుపరచడానికి ఆర్ఐఎన్ఎల్ విశాఖ ఉక్కు కర్మాగారం ముందుంది.

విశాఖపట్నం స్టీల్ (మిగతా 2లో)

## కేంద్రంలో మంత్రి పదవుల కంటే రాష్ట్రాభివృద్ధే మాకు ముఖ్యం



టీడీపీ యువ ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు తాజా రాజకీయ పరిణామాలపై సోషల్ మీడియాలో స్పందించారు. ఎన్డీయే గెలవాలని కృషి చేశామని, తాము కోరుకున్నట్టుగానే కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ఏకపక్షంగా ఫలితాలు వచ్చాయని, ప్రజలు ఎన్డీయేకి ఏ విధంగా పట్టం కట్టారో అందరం కళ్లారా చూశాం అని వెల్లడించారు.

రాష్ట్రంలో ఊహించని రీతిలో విజయం సాధించామని, ఎన్డీయే కూటమి పట్ల తమకు సంపూర్ణమైన నమ్మకం ఉందని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఏపీకి ఏ విధంగా న్యాయం చేయడానికి మార్గాలు ఉన్నాయో, అందుకు అనుగుణంగానే తమ ఆలోచన ఉంటుందని అన్నారు.

ఏదో ఒక మంత్రి పదవి తీసుకోవాలి, అది తీసుకోవాలి, ఇది తీసుకోవాలి అనే కంటే... రాష్ట్రానికి న్యాయం చేయాలి, ప్రాజెక్టులు పూర్తి చేయాలి, అమరావతి క్యాపిటల్ నిర్మించాలి, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి, రెవెన్యూ లోటును భర్తీ చేయాలి, వెనుకబడిన (మిగతా 2లో)

# (మొదటి పేజీ తరువాయిలు)

## నేడు మోదీ ప్రమాణస్వీకారం

**మోదీకి ఎందుకు అభినందనలు చెప్పలేదు?**

భారత ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టనున్న నరేంద్ర మోదీకి ఇప్పటివరకు ఎందుకు అభినందలు తెలియజేయలేదని ప్రశ్నించగా ముంతాజ్ బలోచ్ దాటవేత ధోరణి ప్రదర్శించారు. తమ నాయకత్వాన్ని నిర్ణయించుకోవడం భారత ప్రజల హక్కు అని ఆయన వ్యాఖ్యానించారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేయడానికి పాకిస్థాన్ వ్యతిరేకమని, ఇటీవలి ఎన్నికలలో పాకిస్థాన్‌పై రాజకీయపరమైన ఆరోపణలు చేశారని బలోచ్ ప్రస్తావించారు.

భారత్‌తో సంబంధాల విషయంలో సవాళ్లు ఉన్నప్పటికీ పాకిస్థాన్ బాధ్యతాయుతంగా స్పందించాలని నిర్ణయించుకుందని బలోచ్ పేర్కొన్నారు. ఇంకా కొత్త ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయకపోవడంతో మోదీకి అభినందనలు చెప్పలేదని పేర్కొన్నారు. కాగా రేపు (ఆదివారం) భారత్‌కు మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేయనున్న విషయం తెలిసిందే.

## ఆర్థిక శాఖపై సీఎస్ సమీక్ష

చేస్తాను అన్నారు.. అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలుకు కృషి చేస్తాను అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు శాయశక్తులా కృషి చేస్తాను అన్నారు.

## ఏపీలో మహిళలకు ఉచిత బస్సు అమలు

చేయాలంటే మరిన్ని బస్సులు అవసరమని అధికారులు పేర్కొన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న బస్సుల్లోనే ఈ పథకం అమలు పైన ఎదురయ్యే సమస్యల పైన నివేదికలో పొందు పరుస్తున్నట్లు సమాచారం. అదే విధంగా ఈ పథకం అమల్లో ఎదురవుతున్న సమస్యలు..వాటి పరిష్కార మార్గాల పైన నివేదికలో కోరనిట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఈ పథకం అమలుతో ఆటో డ్రైవర్లు నిరసనకు దిగారు. బస్సుల్లో సీట్ల కోసం గొడవలు జరిగాయి. ఇవన్నీ పరిగణలోకి తీసుకొని సమస్యలు లేకుండా అమలు పైన కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ నిర్ణయం తో తెలంగాణలో ఉచిత బస్సు అమల్లో ప్రభుత్వం నుంచి రీయంబర్స్ మెంట్ ఎలా అందుతోందనేది ఆరా తీస్తున్నారు. ఈ పథకంలో ప్రయాణించే ఆధార్ కార్డ్ చూపించిన మహిళలకుజీరో టికెట్ ఇస్తున్నారు. ఏపీలోనూ ఇదే తరహాలో అమలు దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ పథకం అమలు పైన ఉన్నత స్థాయి సమీక్ష ఏర్పాటు చేసి పథకం అమలు ముహూర్తంపైన నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో..కొత్త ప్రభుత్వం ఈ పథకం అమలు దిశగా తీసుకొనే నిర్ణయాల పైన ఆసక్తి కనిపిస్తోంది.

## నితీష్ కుమార్ పార్టీకి రెండు కేబినెట్ పదవులు

ఆ వర్గాలు తెలిపాయి. ఎన్‌డిఎ కూటమిలో మరో కీలక మిత్రపక్షమైన టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు నాలుగు మంత్రిత్వ శాఖలు, పార్లమెంటరీ స్పీకర్ పదవి కోరినట్లు సమాచారం.

లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి కేవలం 240 సీట్లను మాత్రమే గెలుచుకుంది. ప్రభుత్వ ఏర్పాటుకు 272 సీట్లు అవసరం కావడంతో నితీష్ కుమార్, చంద్రబాబునాయుడులు కింగ్‌మేకర్‌లుగా మారిన సంగతి తెలిసిందే.

## 6000 లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకర్‌ను అందించిన ఆర్ఐఎన్ఎల్

ప్లాంట్‌కు చెందిన కార్పొరేట్ సంస్థ ఆర్ఐఎన్ఎల్ సమర్పించిన కొత్త వాటర్ ట్యాంకర్ ఆర్‌హెచ్ (పునరావాసం), కాలనీలు మరియు గాజువాక మరియు అగనంపూడి ప్రాంతాల్లో సుమారు లక్ష మంది నివాసితులకు త్రాగునీటిని సరఫరా చేయడంలో జీవీఎంసీకి దోహద చేస్తుంది.

ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం యొక్క అద్భుతమైన ఉదాత్తమైన సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆర్ఐఎన్ఎల్ వాటర్ ట్యాంకర్ ద్వారా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మరియు గాజువాక చుట్టూ దాదాపు 16 పంచాయతీలలోని వేలాది మంది ప్రజల దాహార్తిని తీర్చడంలో సహాయపడుతుందని జివిఎంసి (జోన్ -6) జోనల్ కమిషనర్ బి.సన్యాసి నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆర్ఐఎన్ఎల్ సీజీఎం(సర్వీసెస్) ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం తీవ్రమైన ఆర్థిక సంక్షోభం లో ఉన్నప్పటికీ , నిరుపేదలకు మరియు వెనుకబడిన వారికి సహాయం చేయడానికి ఆర్ఐఎన్ఎల్ కార్పొరేట్ సామాజిక బాధ్యత మరియు కార్పొరేట్ పర్యావరణం బాధ్యత సీఈఆర్ కార్యక్రమాల ద్వారా ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జివిఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (నీటి సరఫరా) పి.కనకరావు, టి.రాజ్‌కుమార్, ఏఈ(నీటి సరఫరా), జీవీఎంసీ, ఆర్ఐఎన్ఎల్-విశాఖపట్నం ఉక్కు కర్మాగారం యొక్క హెచ్‌ఆర్, సీఎస్ఆర్ విభాగాల నుండి సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు.

## కేంద్రంలో మంత్రి పదవుల కంటే రాష్ట్రాభివృద్ధే మాకు ముఖ్యం

జిల్లాలకు న్యాయం చేయాలి... అనే అంశాలకే తాము అధిక ప్రాధాన్యత ఇస్తామని రామ్మోహన్ నాయుడు వివరించారు.

"ఇవన్నీ సాకారం కావాలంటే కేంద్రం నుంచి సహకారం కావాలి... దానిపైనే మేం దృష్టి పెడతాం. ఇవాళ ఆనందించాల్సిన విషయం ఏమిటంటే... ఎన్డీయేలో టీడీపీ మళ్లీ ప్రధాన ప్రాత పోషిస్తోంది. గతంలో వాజ్ పేయి గారు ఉన్నప్పుడు, నాటి కూటమిలో ఇదే రకమైన పాత్ర పోషిస్తే కేంద్రం నుంచి చాలా ప్రాజెక్టులకు నిధులు తీసుకురాగలిగాం, అభివృద్ధి చేసుకోగలిగాం.

ఈ రోజు కూడా అదే స్థాయిలో మన కేంద్ర ప్రభుత్వాన్ని వినియోగించుకుని... ఏపీలో గత ఐదేళ్లుగా జరిగిన నష్టాన్ని, అన్యాయాన్ని పూడ్చుకుని, దేశంలోనే ఒక ఉన్నత రాష్ట్రంగా తయారుచేయాలన్నది టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆలోచన. దానికి అన్ని రకాలుగా కేంద్రం నుంచి సహకారం తీసుకుంటాం.

చంద్రబాబు తీసుకున్న ఏ నిర్ణయాన్ని అయినా సరే... మేం కష్టపడి పనిచేసి ఆ నిర్ణయాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళతాం. అందుకు మేం సిద్ధంగా ఉన్నాం. టీడీపీ నాపై ఏ బాధ్యత ఉంచినా సరే... అది కష్టమైనా, అది ఏ రకమైన పనైనా సరే... ఇష్టంగా స్వీకరించి ముందుకు నడవడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని కింజరాపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

# కూటమి తోనే ఉజ్వల భవిత - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర ప్రజలకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. రాష్ట్రం లో కూటమి గెలుపు సందర్భం గా స్థానిక 3 వ డివిజన్ మత్స్యకార గ్రామం అయిన బోయవీధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం విజయోత్సవ వేడుకలు జరిగాయి. కార్యక్రమం లో పాల్గొన్నగంటా నూకరాజు కేక్ ను కత్తిరించి కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో 5ఏళ్ల కాలం లో వైసీపీ పాలన వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. అయితే రాష్ట్రం లో ప్రజలు తమ విజ్ఞతత తో వైసీపీ ప్రభుత్వం కు చరమ గీతం పాడారని అన్నారు.దాని ఫలితం గా రాష్ట్రం లో నేడు కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు.గతం లో తెలుగుదేశం హయాంలో మత్స్య కారులకు ఎంతో మేలు జరిగింద న్నారు. మూడు పార్టీ ల నాయకులు కార్యకర్తల సమిష్టి కృషి తోనే కూటమి విజయం సాధ్యమయ్యిందని ఆయన అన్నారు

కార్యక్రమంలో తెలుగుదేశం నాయ కులు కాసరపు నాగరాజు, కొక్కిరి అప్ప న్న, కాసరపు ఎల్లాజీ, అనిల్, సింహాద్రి, జనసేన నాయకులు కొక్కిరి కిషోర్, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర్గీయ రామోజీరావు : పల్లా



గాజువాక, (విశాఖ సమాచారమ్): బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర్గీయ రామోజీరావు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు ఘన నివాళి

ఈరోజు ఉదయం 4 గంటలకు స్వర్గస్తులైనటువంటి ఈనాడు గ్రూప్ మరియు రామోజీ ఫిలిం సిటీ అధినేత కీర్తిశేషులు చెరుకూరి రామోజీరావు అకాల మరణాన్ని చింతిస్తూ గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గాజువాక నియోజవర్గ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. సామాన్యుడు జీవితాన్ని ప్రారంభించి తాను పట్టిన ప్రతి అంశాలను సఫలీకృతమై చారిత్రాత్మ కమైన రామోజీ ఫిలిం సిటీ ఏర్పాటు చేసి అంతర్జాతీయ కేతన గడిచిన వ్యక్తి రామోజీరావు అన్నారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడడం లక్ష్యంగా పత్రిక. మరియు ఈటీవీని స్థాపించి. దేశంలోనే పత్రికా అధిపతిగా ప్రజల ప్రశంసలు పొందిన వ్యక్తి రామోజీరావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో 75వ వార్డ్ ఇన్చార్జ్ పులి వెంకటరమణారెడ్డి. గాజువాక బీసీ సెల్ అధ్యక్షులు. తమరి శివప్రసాద్. 85వ జనసేన ఇన్చార్జ్ గవర .స్వామి శేకర్. బీసీ సెల్ నాయకులు పాతిన వెంకట్రావు. పంచదారలోగ్రం. జిల్లా పార్టీ నాయకులు గోమారు వాసు అడరీ రామకృష్ణ. నక్క సింహాచలం. తదితరులు పాల్గొన్నారు.

# (మొదటి పేజీ తరువాయి)

## అక్షర శిల్పి రామోజీ కి ఘన నివాళి

డైరెక్టరుగా, తోడల్లుడు ముసునూరు అప్పారావు ఈనాడు, డాల్ఫిన్స్ హోటల్స్ మాజీ ఎండీగా కలసి పనిచేశారు.

**రామోజీ మృతికి షూటింగ్ లు నిలిపేసి చిత్రసీమ నివాళి**

రామోజీ గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు మరణంపై సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిత్ర పరిశ్రమకు ఆయన మరణం తీరని లోటు అని వ్యాఖ్యానించారు. మీడియా సహా పలు రంగాల్లో ఎన్నో అద్భుతాలను ఆవిష్కరించి, ప్రజలకు సేవ చేసిన ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు. ఫిల్మ్ సిటీలో రామోజీరావు పార్థివదేహాన్ని కడసారి చూసి, నివాళులు అర్పించారు. ప్రముఖ నటులు మోహన్ బాబు, నరేశ్, కల్యాణ్ రామ్, సాయికుమార్, దర్శకులు రాఘవేంద్రరావు, రాజమౌళి, శ్యామ్ ప్రసాద్ రెడ్డి, కీరవాణి తదితరులు ఫిల్మ్ సిటీకి చేరుకున్నారు.

కాగా, రామోజీరావు మరణంపై తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి విచారం వ్యక్తం చేసింది. సినిమా రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ సంతాపం ప్రకటించింది. రామోజీరావు మృతికి సంతాపంగా ఆదివారం సినిమా షూటింగ్ లు అన్నీ నిలిపేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు నిర్మాతల మండలి శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది.

**సినీ, మీడియా రంగం టైటాన్‌ను కోల్పోయింది: రామోజీ మృతి పట్ల రాజకీయ ప్రముఖుల నివాళి**

ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు (88) కన్నుమూశారు. ఈ నెల 5న ఆయనకు శ్వాస తీసుకోవ డంలో ఇబ్బందులు ఎదురవడంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పలువురు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ సహా రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామోజీరావుతో తమకున్న బంధాన్ని గుర్తుచేసుకుంటూ సామాజిక మాధ్యమాల వేదికగా నివాళులర్పించారు. మీడియా, సినీ రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

**దూరదృష్టితో సమాజంలో రామోజీ చెరగని ముద్ర: రాష్ట్రపతి**

"రామోజీ మరణంతో మీడియా, వినోద రంగం ఓ టైటాన్‌ను కోల్పోయింది. ఈనాడు వార్తా పత్రిక, ఈటీవీ న్యూస్ నెట్‌వర్క్, రామోజీ ఫిల్మ్ సిటీ సహా అనేక సంస్థలను స్థాపించి ఎంతో మందికి మార్గదర్శకుడిగా నిలిచిన సృజనాత్మక వ్యాపారవేత్త ఆయన. తన దూరదృష్టితో ఎన్నో విజయాలు సాధించి సమాజంలో చెరగని ముద్ర వేశారు. పద్మవిభూషణ్ సత్కారం అందుకున్నారు. మీడియా, సినీ పరిశ్రమలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. ఆయన కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి" - రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

**ఎప్పుడూ దేశాభివృద్ధి కోసమే ఆలోచించేవారు: మోదీ**

"రామోజీ రావు మరణం ఎంతో బాధాకరం. భారతీయ మీడియాలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన దార్శనికుడు ఆయన. ఆయన సేవలు సినీ, పత్రికారంగాలలో చెరగని ముద్ర వేశాయి. తన అవిరళ కృషి ద్వారా.. మీడియా, వినోద ప్రపంచాల్లో శ్రేష్ఠమైన ఆవిష్కరణలకు నూతన ప్రమాణాలను నెలకొల్పారు. ఆయన ఎప్పుడూ దేశాభివృద్ధి కోసమే ఆలోచించేవారు. ఆయనతో సంభాషించేందుకు, ఆయన నుంచి అపారమైన జ్ఞానాన్ని పొందేందుకు అవకాశం రావడం నా అదృష్టం. ఈ విచారకర సమయంలో రామోజీ కుటుంబసభ్యులు, స్నేహితులు, అసంఖ్యాక అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" - **ప్రధాని నరేంద్ర మోదీ**

**రామోజీరావు పార్థివదేహానికి నివాళులర్పించిన పవన్ కల్యాణ్**




రామోజీగ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు పార్థివదేహానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, నిర్మాత రాధాకృష్ణ (చినబాబు) నివాళులర్పించారు. అనంతరం రామోజీ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

"రామోజీరావు మరణ వార్త చాలా దిగ్భ్రాంతి కలిగించింది. ప్రమాణ స్వీకారం తర్వాత వచ్చి ఆయన్ను కలుద్దా మనుకున్నా. కానీ, ఇంతలోనే దురదృష్టవశాత్తూ కన్ను మూశారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న వేలాది మంది జర్నలిస్టులు ఈనాడు జర్నలిజం స్కూల్ నుంచి వచ్చిన వారే. ఎంతో మంది జర్నలిస్టులను అందించిన మహానుభావులు ఆయన. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఎంతో చేశారు. అత్యున్నత ప్రమాణాలతో గొప్ప ఫిల్మ్‌సిటీని నిర్మించారు. ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు అండగా ఉండాలి. జనసేన తరపున సంతాపం తెలియజేస్తున్నా" అని పవన్ కల్యాణ్ అన్నారు.

**రామోజీరావు పార్థివదేహానికి చంద్రబాబు దంపతుల నివాళులు**

ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు భౌతికకాయానికి టీడీపీ అధినేత చంద్రబాబు దంపతులు నివాళులర్పించారు. ఉదయం ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న చంద్రబాబు.. తన సతీమణి భువనేశ్వరితో కలిసి ఫిల్మ్‌సిటీకి వెళ్లారు. అక్కడ రామోజీరావు పార్థివదేహం వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. కాసేపు మౌనం పాటించారు. అనంతరం రామోజీ కుటుంబ సభ్యులను ఓదార్చారు. రామోజీ రావు భార్య రమాదేవి, కుమారుడు, ఈనాడు ఎండీ కిరణ్, ఆయన భార్య శైలజా కిరణ్, ఫిల్మ్‌సిటీ ఎండీ విజయేశ్వరి సహా ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

**రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిది: సీఎం రేవంత్ రెడ్డి**



"తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన వ్యక్తి రామోజీరావు. మీడియా రంగానికి ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నా" - **తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి**

**రామోజీ అంటేనే క్రమశిక్షణ: వెంకయ్యనాయుడు**

"ఆత్మీయుడు రామోజీ మరణవార్త తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యా. క్రమశిక్షణ, సమయపాలన, నిబద్ధతలతో అడుగుపెట్టిన ప్రతి రంగంలో ఆయన సృష్టించిన నూతన ఒరవడి ఆదర్శనీయం. తెలుగు భాష, సంస్కృతులకు ఆయన చేసిన సేవ చిరస్మరణీయం. ఆయన ఓ వ్యక్తి కాదు.. శక్తిమంతమైన వ్యవస్థ. వ్యక్తిగా మొదలై వ్యవస్థగా ఎదిగిన ఆయన జీవితం నుంచి యువతరం ఎన్నో పాఠాలు నేర్చుకోవాలి. ఆయన లేని లోటు పూడ్చలేనిది" -

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

"భారత మీడియా రంగంలో అగ్రగామి, పద్మవిభూషణ్ రామోజీరావు మరణం విచారకరం. జర్నలిజం, సినిమా, వినోద రంగానికి ఆయన అందించిన సేవలు చెరగని ముద్ర వేశాయి. మీడియా రూపురేఖలను మార్చాయి. ఈ విచారకర సమయంలో ఆయన కుటుంబం, స్నేహితులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" -

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**

"మీడియా లీడర్ రామోజీరావు మరణ వార్త దిగ్భ్రాంతికి గురిచేసింది. కమ్యూనికేషన్ ప్రపంచానికి ముఖ్యంగా తెలుగు మీడియాకు ఆయన దార్శనికుడు. వ్యక్తిగతంగానూ ఆయనతో నాకు మంచి పరిచయం ఉంది. ఓసారి నన్ను తన స్టూడియోకు ఆహ్వానించారు. ఆ జ్ఞాపకాలు ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన కుటుంబానికి, శ్రేయోభిలాషులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా"

**- పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ**

"పద్మవిభూషణ్ రామోజీరావు మరణం తీవ్ర విచారకరం. మీడియా, జర్నలిజం, సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబసభ్యులు, స్నేహితులు, అభిమానులకు సానుభూతి తెలియజేస్తున్నా"

**- తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్**

"మీడియా దిగ్గజం, ప్రముఖ పారిశ్రామికవేత్త రామోజీరావు మరణం విచారకరం. మీడియా నుంచి ఫైనాన్స్ వరకు.. విద్య నుంచి పర్యాటకం వరకు తాను పనిచేసిన అనేక రంగాల్లో తన సృజనాత్మకతతో ఎన్నో సానుకూల ప్రమాణాలను తీసుకొచ్చారు. ఇప్పుడు భౌతికంగా మన మధ్య లేకపోయినా.. ఆయన కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తుంది. ఈ విచారకర సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నా

**- అమిత్ షా**

"ఉత్సుకత, దూరదృష్టి, సంకల్పంతో ప్రవేశించిన ప్రతి రంగంలో రామోజీరావు చెరగని ముద్ర వేశారు. ఎంతోమందిలో స్ఫూర్తి నింపారు. కేరళలో ప్రకృతి విపత్తులు ఎదురైన సమయంలో మా రాష్ట్రానికి అండగా నిలిచారు. ఆయన మరణం యావత్ దేశానికి తీరని లోటు"

**- కేరళ సీఎం పినరయి విజయన్**

**రామోజీరావు మృతి దిగ్భ్రాంతి కలిగించింది: జగన్**

మీడియా దిగ్గజం రామోజీరావు మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందని మాజీ సీఎం జగన్ తెలిపారు. తెలుగు పత్రికా రంగానికి ఆయన ఎనలేని సేవలందించారని కొనియాడారు. 'ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. రామోజీరావుగారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని **వైఎస్ జగన్** ట్వీట్ చేశారు.

**రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రధాని సందేశం అందించిన నిర్మలా సీతారామన్**

రామోజీరావు కుటుంబ సభ్యులకు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్... ప్రధాని మోదీ సందేశాన్ని అందించారు. మరణవార్త తెలిసి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలపమని ప్రధాని తనను పంపించారన్నారు. ఆయన మరణం తెలుగువారికి తీరని లోటు అన్నారు. ఆయన ఆరోగ్యం గురించి ప్రధాని రెండు రోజుల క్రితం ఆరా తీసినట్లు చెప్పారు. ప్రజలకు ఆయన చేసిన సేవలు ప్రధానికి తెలుసునన్నారు. మనందరికీ ఇదొక పెద్ద విషాదవార్త అన్నారు.

**తెలుగుజాతికి తీరని లోటు.. మహా వ్యక్తిని కోల్పోయాం: చిరంజీవి**



రామోజీరావులో అందరూ గంభీరమైన వ్యక్తిని చూసుంటారని.. తాను మాత్రం చిన్న పిల్లాడిని చూశానని సినీ నటుడు చిరంజీవి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో ఆయన పార్థివదేహానికి నివాళు లర్పించిన తర్వాత చిరంజీవి మీడియాతో మాట్లాడారు.

"రామోజీరావుకు పెన్నులు అంటే చాలా ఇష్టం. ప్రజా రాజ్యం పార్టీ నడుపుతున్న సమయంలో ఆయనకు ఒక పెన్ను బహూకరించా. దాన్ని చూసి మురిసిపోయారు. ఆయన దగ్గరున్న పెన్నుల కలెక్షన్ నాకు చూపించారు. తన ఆలోచనలకు తగినట్లుగా వాటిని వినియోగిస్తూ అక్షర రూపంలో పెట్టేవారు. ఆశయాలను నెరవేర్చుకునేందుకు ఆయన చేసే ప్రయత్నం అంతా ఇంతా కాదు. రామోజీరావు మృతి ఆయన కుటుంబానికే కాదు.. తెలుగు జాతికి తీరని లోటు. ఒక మహావ్యక్తిని, శక్తిని కోల్పోయాం" అని చిరంజీవి అన్నారు.

**తెలుగు ప్రజల జీవితాల్లో రామోజీ ఒక విడదీయలేని భాగం: జస్టిస్ ఎన్వీ రమణ**

తెలుగు పాత్రికేయ రంగానికి కొత్త ఒరవడి దిద్దిన అక్షర యోధుడు రామోజీరావు. కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న రామోజీరావు తుదిశ్వాస విడిచారు. రామోజీరావు మృతి పట్ల సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ ఎన్వీ రమణ స్పందించారు.

రామోజీరావు మరణం పట్ల ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు వెల్లడించారు. తెలుగు ప్రజల జీవితాల్లో రామోజీ ఒక విడదీయలేని భాగం అని అభివర్ణించారు.

ఉదయం నుంచి రాత్రి నిద్రించే వరకు తెలుగు ప్రజల జీవితాలతో రామోజీ మమేకమై ఉన్నారని జస్టిస్ ఎన్వీ రమణ వివరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగా ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసిన సిసలైన యోధుడు రామోజీరావు అని కీర్తించారు.

# విశాఖ సమాచారమ్

ఆదివారం 09-06-2024


## పాపములు - వ్యాధులు - పరిహారములు

ప్రస్తుత కాలంలో కొన్ని పాపాలు తెలిసో తెలియకో చేయడం జరుగుతుంది. ఆ పాపాలు మనల్ని రోగాల రూపం లో వెంటాడుతుంది. కొన్ని రకాల జబ్బులకి మనం ఎంత మందులు వాడినా అవి తగ్గవు . అటువంటప్పుడు జబ్బులకి ముందు మందులు వాడాలి . తగ్గకపోతే రెండో ప్రయత్నం గా దానాలు ఇవ్వాలి . మూడో ప్రయత్నం గా మంత్ర జపం చెయించాలి, నాలుగో ప్రయత్నం హెూమం చేయాలి.

గ్రహణ కాలం లో సంభోగం చేయడం మహా పాపం గా పరిగణించబడుతుంది . గురువులని ద్వేషించుట, బ్రాహ్మణులని హింసించుట , ( బ్రాహ్మణ శబ్దమున కు అర్థం జన్మను బట్టి ఆ కులంలో పుట్టడం కాదు.). ఇవి చేయడం వలన క్షయ, కాన్సర్ వంటి భయంకర వ్యాధులు వస్తాయి.

**పరిష్కారం -**

విష్ణు సహస్ర నామ స్తోత్రం భక్తి శ్రద్ధలతో 1116 సార్లు చేయాలి . లేదా రుద్ర సూక్తం 1116 సార్లు చేయాలి . ఆ తరువాత హెూమం చేసి వస్త్రాలు దానం చేయాలి .

**బ్రాహ్మణుడు అంటే ఎవరు ?**

దేవత్వత్యుపనయనాది సంస్కారాలు అనబడే రెండు జన్మలు గలవాడు.

బ్రహ్మ వర్చస్సు చేత ప్రకాశించే వాడు.

బడబాగ్ని వలె తృప్తి లేనివాడు.

తనని తాను పాపం నుండి రక్షించు కొనుచు ఇతరులుని కుడా రక్షించు వాడు.

పరబ్రహ్మ యందు నిష్ఠ కలవాడు.

**బ్రహ్మ జ్ఞానం గలవాడు.**

జన్మ వలన అందరు శూద్రులే, " కర్మ " వలన ద్విజుడు అవుతున్నాడు. వేదం నేర్వడం వలన విప్రుడు అనిపించు కుంటున్నాడు. బ్రహ్మ జ్ఞానం పొందిన వాడే బ్రాహ్మణుడు అవుతున్నాడు. అటువంటి వారిని హింసించ రాదు . అని అర్థం.

అన్నం గాని ఏ ఇతర ఆహార పదార్థాన్ని గాని దొంగిలించరాదు. ఇతరులు తింటున్న ఆహారాన్ని లాగు కోకుడదు. ఇలాంటి పాపం చేయడం వలన శరీరం క్షీణించి పోయే వ్యాధి వస్తుంది.

**పరిష్కారం -**

శివుని బొమ్మ ను దానం చేయడం . శివుని బొమ్మ అనగా మట్టితో చేసిన బొమ్మైన కావొచ్చు. గాని దానం చేసే ముందు "ఓం నమః శివాయ " అనే పంచాక్షరి మంత్రాన్ని కనీసం 5 వేల సార్లు జపించాలి.

ఈ జన్మ లో కుష్టు రోగానికి కారణం బ్రాహ్మణుడిని హత్య చేయడం , గురుపత్ని సంగమం, మందులని దొంగతనం గా అమ్మడం , నమ్మిన వానికి విషం ఇచ్చి చంపుట.

**పరిష్కారం -**

రుద్ర, ఆయహు సూక్తములని పారయణం చేయడం , సూర్యునిది, ఒక ఎద్దుది బంగారం తో బొమ్మలు చేయించి దానం ఇవ్వవలెను.

దానం అనేది ఇచ్చేవారి ఆర్థిక స్తోమత్తు ను బట్టి ఉంటుంది . బంగారు ప్రతిమలు దానం చేయడం అనేది ఆ రోజులలొ బంగారం చౌకగా ఉండేది కాబట్టి చెప్పబడింది.ఈ రోజుల్లో ఇది సాధ్యపడదు. అందువలన వెండితో ఈ ప్రతిమలు చేయించి కూష్మాండ హెూమం జరిపించి పుణ్యాత్ములకు దానం ఇవ్వాలి .కుష్టు రోగం రావడానికి ఇతర కారణాలు ఉన్నాయి . పెద్ద మొత్తంలో దూది కట్టలు అమ్మి డబ్బు తినివేయుట , ఇతరుల బట్టలను దొంగిలించుట, అంతే కాక కంచు అనే లోహంతో చేసిన గిన్నెలను దొంగిలించుట ఇవి కుడా కారణములే.

దైవం యెక్క ధనం దొంగిలిస్తే పాండురోగం వస్తుంది.

**పరిష్కారం -**

కూష్మాండ హెూమం చేయవలెను .

పండితుల యెక్క , గుడ్డి వారి యెక్క డబ్బు దొంగిలించినా, లేదా నిషేధింపబడిన రొజులలో సంభోగం చేసినా భగన్ధరమ్ అనే రోగం వస్తుంది. ఆవులను చంపినా ఈ వ్యాధికి గురికావలసిందే.

**పరిష్కారం -**

వెండితో అవు ప్రతిమ చేయించి దానం ఇవ్వవలెను.

నేత్ర రోగములు రావడానికి కారణం కృతఘ్నత , ఇతరుల కళ్ళను పోడిపించడం , పర స్త్రీలను కామం తో చూడటం .

**పరిష్కారం -**

పాలు పెసరపప్పు కలిపి నేతితో పాయసం చేసి దానం చేయాలి. గరుక్మంతుని ప్రతిమ రాగిది కాని వెండిది కాని దానం ఇవ్వవలెను. " నేత్ర రక్షా సూత్రం" చదువుతూ హెూమం చేయవలెను .

సద్బ్రాహ్మణులను సన్మార్గులైన వారిని విమర్శించుట , తిట్టుట, తల్లితండ్రులను ద్వేషించుట , ఇంకొకరి ఆహారం ను దొంగిలించుట ఇవన్ని వాతరోగం లేక కీళ్ళ నొప్పుల రోగమునకు కారణం .

**పరిష్కారం -**

రాగితో లేడి బొమ్మ తయారు చేసి దానిని కొత్త బట్టలతో సహా వాయుసూక్తం చదువుతూ దానం ఇవ్వవలెను.

శూల నొప్పి కారణం కన్యలను పాడు చేయుట, జంతు సంభోగం , పని చెసే స్త్రీతో సంబొగం, కొన్ని కొన్ని శాస్త్రోక్తమైన క్రియలు చేయకుండా ఉండుట .ఒకరికి విషం ఇచ్చి చంపుట, లేదా పదునైన ఆయుధం ద్వారా హతమార్చుట, ఇవన్ని కుడా శూల నొప్పి రావడానికి కారణాలు.

" పూర్వ జన్మ కృతం పాపం వ్యాధి రూపేన పీడితః "

అనే సూక్తి ఉన్నది. దాని వలెనే రోగాలు కలుగుతున్నాయి అనే నమ్మకం అయితే పైన చెప్పిన పాపాలకు దీని క్రింద చెప్పిన విరుగుడు చాలా చిన్నది. రెండొవది పాపమనే ది దేశ కాలమాన పరిస్థితులకు అనుగుణం గా అర్థం మారినది. ఇందులొ విషం ఇచ్చి చంపడం, పదునైన అయుధాల ద్వారా చంపడం ఇవి పాపాలు కావు. రెమిడి లలొ నువ్వులు దానం చేయాలనీ ఉన్నది. పద్మములు దానం చెయవచ్చు. అలాగే త్రిశూలం వెండితో కాని బంగారం తో కాని చేయించి దానం ఇవ్వడం దీనిని జగ్రత్తగా పరిశిలిస్తే శూల నొప్పికి త్రిశూలం దానం చేయడానికి సంభందం ఉన్నదా ? శూల నొప్పిలో ప్రధాన పాత్ర వహించె వాడు శని. నొప్పిని పెంచి ఇబ్బంది పెట్టేవాడు కుజుడు. అందువలన ఈ రెండింటికి సంభందించిన వస్తువులు దానం చేయాలి

8 కిలోల మినుములు శనివారం సూర్యోదయ వేళలో ప్రారంభించి వృద్ధ బ్రాహ్మణులకు దానం ఇయ్యవలెను.ఈ దానం శివాలయం లొ ఇస్తే మంచిది.

6 కిలొాల ఎర్రటి మసూర్ పప్పు మంగళవారం సూర్యోదయ వేళలో సుబ్రమణ్య స్వామి కోవెలలో యవ్వనవంతులు అగు యువతులకు దానం ఇవ్వవలెను.

14 కిలొాల నువ్వులు నవగ్రహాల ఆలయానికి వెళ్లి శని వారం ఉదయం ముసలి బ్రాహ్మణులకు దానం చేయాలి . వారు 8 మంది ఉంటే మంచిది.

8 సెం .మీ గాని 8 అంగుళాల పొడవు గల వెండి త్రిశూలం చేయించి దానికి "ఓం నమః శివాయ " అను పంచాక్షరి మంత్రం తో 1116 సార్లు జపించి ధారపోసి ఆతర్వాత దానం ఇవ్వడం మంచిది .

మధుమేహమునకి గోదానం వరుణ మంత్రోచ్చారణ తో చేస్తే మధుమేహం పొతుంది.

## రామోజీరావు మరణం సమాజానికి తీరని లోటు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు అస్తమయం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో రామోజీ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు . ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం సమాజానికి తీవ్ర నష్టమని, ప్రజాస్వామ్య వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే .నిర్ణయాలలో ప్రజలకు నష్టం కలుగుతుందని భావన కలిగినప్పుడు ఈనాడు పత్రికల్లో వెలుగులోకి తీసుకొచ్చి ప్రజలను చైతన్యపరిచే విధంగా వార్తలను ప్రచారం చేసే వారిని, వైసిపి 5 సంవత్సరాలలో ఈనాడు రామోజీపై వారి సంస్థలు మార్గదర్శి ఇతర వ్యాపార సంస్థలపై కోట్లాది రూపాయలు నష్టం కలిగే విధంగా జగన్ రెడ్డి చర్యలు ఉన్నప్పటికీ ఎక్కడ తలవంచకుండ ప్రభుత్వంతో పోరాటం చేసి చట్ట ప్రకారం ఎదుర్కొన్నారని వారి సంస్థలను కాపాడగలిగారని, ప్రభుత్వం చర్యలు కక్ష సాధింపు చర్యలేనని ప్రజలు గుర్తించి ఇటీవల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని, రామోజీరావు ని వ్యక్తిగతంగా జగన్ రెడ్డి టార్గెట్ చేశారని, లొంగదీసుకోవడానికి ప్రయత్నాలు చేసినప్పటికీ ఎక్కడ రాజీ పడలేదని మనో ధైర్యంతో ఎదుర్కొన్నారని నాగ జగదీష్ అన్నారు . ఈ కార్యక్రమంలో కొణతాల వెంకటరావు బొడ్డేడ మురళి మల్ల గణేష్ బుద్ధ కాశీ కుప్పిలి జగన్ మల్లా శివన్నారాయణ కాండ్రేగుల సత్య నారాయణ కాయల ప్రసన్నలక్ష్మి వేదుల సూర్యప్రభ బీసెట్టి హేమా కూరాకుల భారతి శ్రీకాకుళం గణపతి బుద్ధ విశ్వనాథం పెంటకోట వెంకట రమణ కొత్తూరు వెంకటరమణ ఇల్లపు నూకేశ్వరరావు దాడి వేణు తదితరులు నివాళులర్పించారు.

## పంచాయితీ పారిశుధ్య కార్మికులు బకాయిపడ్డ జీతాలు చెల్లించాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో వివిధ పంచాయితీ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు బకాయి పడ్డ జీతాలు తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయితీ ,స్వచ్ఛ భారత్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )రాష్ట్ర నాయకులు కోన లక్ష్మణ డిమాండ్ చేశారు.



స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కన్న తల్లి చేయని సేవ గ్రామం లో చేస్తూ తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా గ్రామాల్లో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా వారి ప్రాణాలు కాపాడతున్న పారిశుధ్య కార్మికులు కు సార్వత్రిక ఎన్నికలు పేరుచెప్పి కార్మికులు కు 2నుంచి 6నెలలు వరుకు జీతాలు చెల్లించకుంటే వారి ఏమీ తిని బత్రకు తారు అని అధికారులు ను ప్రశ్నించారు. ఒక్క పక్క ఆకలి,మరోపక్క ఇంటిఅద్దె, పిల్లలు స్కూల్స్ పీజులు తో కార్మికులు కుటుంబాలు రోడ్డు పడ్డాయి అని అన్నారు.అలాగే కొత్తగా అధికారం లో వచ్చిన కూటమి నాయకులు కార్మికులు పై వేధింపులు ఆపాలి అన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయితీ అధికారులు దృష్టి సారించాలని లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఏఐటీయూసీ కార్మికులు తో కలిసి ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు.

## గాజా స్కూల్ పై దాడి.. ఆ రాకెట్ ఇండియాలో తయారైందా?



ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో గాజాలోని పౌరులు పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు.. గతంలో స్కూళ్లు, కాలేజీలుగా ఉన్న భవనాలలో తాత్కాలికంగా షెల్టర్ పొందుతున్నారు. గాజాలోని ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో నడిచే ఓ స్కూల్ లోనూ అధికారులు పునరావాస కేంద్రం ఏర్పాటు చేయగా.. వందల సంఖ్యలో పౌరులు ఆశ్రయం పొందారు. అయితే, గురువారం ఈ స్కూల్ పై ఇజ్రాయెల్ క్షిపణి దాడి చేసింది. దీంతో అక్కడున్న దాదాపు 40 మంది పౌరులు చనిపోయారని మీడియా కథనాలు వెలువడ్డాయి.

క్షిపణి దాడిలో దెబ్బతిన్న స్కూలు ఆవరణ, బాధితుల ఆక్రందనలను చూపించాయి. ఈ క్రమంలో పాలస్తీనా కేంద్రంగా ప్రసారమయ్యే 'ఖుద్స్ న్యూస్ నెట్ వర్క్' తన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' లో ఓ వీడియో విడుదల చేసింది. గాజాలోని ఐరాస స్కూల్ పై ఇజ్రాయెల్ దాడికి ఉపయోగించిన రాకెట్ శకలం అంటూ ఓ వస్తువును ఈ వీడియోలో చూపించింది. ఆ శకలంపై 'మేడ్ ఇన్ ఇండియా' అన్న లేబుల్ ను క్లియర్ గా చూపిస్తూ.. గాజాపై దాడి కోసం ఇజ్రాయెల్ కు ఇండియా ఆయుధాలు అందిస్తోందా అని ప్రశ్నించింది.

దీనిపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని పేర్కొంది. కాగా, గాజా సెంట్రల్ లోని ఐరాస స్కూల్ పై గురువారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ క్షిపణి దాడి చేసింది. ఈ దాడిలో కనీసం 35 మంది చనిపోయారని హమాస్ తొలుత ప్రకటించింది. శనివారం నాటికి మృతుల సంఖ్య 40 కి చేరిందని తెలిపింది. ఈ దాడిలో ఐదుగురు స్కూలు విద్యార్థులు కూడా కన్నుమూశారని వివరించింది.

## అక్షర శిల్పి రామోజీ రావు కు పలువురు నివాళులు





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం ఉదయం దివంగుతులైన ఈనాడు సంస్థల అధిపతి, అక్షర శిల్పి చెరుకూరి రామోజీరావు కు పలువురు నివాళులు అర్పించారు. భీమిలి లో జరిగిన కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు రామోజీ రావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ తన కష్టాన్ని, శ్రమను నమ్ముకొని అంచెలంచెలుగా ఎదిగి తెలుగు భాష కు, తెలుగు పత్రిక రంగానికి విశేష గుర్తింపు తెచ్చిన మహనీయుడు రామోజీరావు అని అన్నారు.

**తగరపువలస లో :** తగరపువలస లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శనివారం జరిగిన కార్యక్రమం లో పార్టీ విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి పిట్ట సురేష్ రామోజీ రావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రామోజీరావు మృతి తెలుగు పత్రికా రంగానికి తీరని లోటు అని, తెలుగుదేశం పార్టీ విశిష్టతకు ఈనాడు అధిపతి రామోజీరావు కారకుడు అని అన్నారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు భీమవరపు ప్రకాష్, ఏ రవి కుమార్, కె ఆనంద్, పి రామారావు, ఎం కృష్ణ పి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**సింగనబందలో :** భీమిలి మండలం సింగనబంద గ్రామం లో జరిగిన రామోజీరావు సంతాప సభ కార్యక్రమం లో పాల్గొన్న జడ్పీటీసీ, తెలుగుదేశం నాయకులు గాడు వెంకటప్పడు రామోజీ రావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ పత్రిక రంగం లో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకొన్న ఈనాడు అధిపతి రామోజీరావు సామాన్యుడికి అర్ధమయ్యేలా వాడుక భాషలో వార్తలను ప్రచురించి అందరికి చేరువ అయిన రామోజీ రావు మనమధ్య లేకపోవడం బాధకారం అని అన్నారు.ఈ సందర్భం గా నాయకులు రెండు నిముషాలు మౌనంపాటించారు. కార్య క్రమం లో సింగనబంద సర్పంచ్ గాడు వెంకట నారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుడ్డాల ఎల్లయ్య, గాడు తాతినాయుడు, మజ్జి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ పదవికి దంతులూరి రాజీనామా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ ఓటమి చెందిన నేపద్యంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డ్ చైర్మన్ పదవికి ఈనెల ఆరవ తేదీన రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఆంధ్రప్రదేశ్ మౌలిక వసతులు పెట్టుబడుల( పోర్టులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి అందజేశారు

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనను ఈ పదవి ద్వారా గౌరవించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన ఐదేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రతి ఒక్కరి శ్రేయస్సును కోరుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డని ఆయన పేర్కొన్నారు. ఇదివరకు ఎన్నడూ ఆలోచించని రీతిలో పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం తపించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. తమ నాయకుడు ఎప్పటికీ జగన్మోహన్ రెడ్డి అని ఆయన నాయకత్వంలో మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ పున:స్తాపన కచ్చితంగా ఉండబోతుందని తెలిపారు.

## రామోజీ మృతి పత్రికా రంగానికి తీరని లోటు

### జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

**విజయనగరం:** ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి యావత్ పత్రికా రంగానికి తీరని లోటని, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయన ఆకస్మిక మరణం పట్ల ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలుగు దిన పత్రికను తెలుగువారి లోగిళ్ళకు చేర్చిన ఘనత రామోజీరావు కే దక్కిందన్నారు. పత్రికా రంగంలో ఆయన చేయని ప్రయోగాలు లేవని, పాత్రికేయ రంగంలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తే ఎంతటి ఉన్నత స్థానానికి చేరుకోవచ్చునని, రామోజీ జీవితాన్ని చూసి నేర్చుకోవచ్చునని తెలిపారు.

## పరోక్ష పద్ధతిలో పూజచేసుకునే వారికి వివరాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవ స్థానంలో ప్రతి శనివారం నిర్వహించు సహస్ర తులసి పూజ నేటి ఉదయం: 09.00 గంటలకు నిర్వహించ బడినది. ఈ సేవలో ఉభయదాతలు పాల్గొన్నారు ఈ పూజ రుసుము రూ.1500/-.లు.

ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తరోడ్, అకౌంట్ నెం.060810011006691, IFSC కోడ్ UBIN0806081లో చెల్లించవచ్చును. మరియు ఇతర వివరములకు 0891 2566514, 8985515989 నెంబర్లలో సంప్రదించవచ్చును.

## లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ... సీడబ్ల్యూసీ తీర్మానం

లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీని ఎన్నుకునేందుకు సీడబ్ల్యూసీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ అంగీకరించే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటానని రాహుల్ గాంధీ చెప్పినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

ఈరోజు ఢిల్లీలో సీడబ్ల్యూసీ విస్తృత సమావేశం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మనీశ్ తివారీ, డీకే శివకుమార్, రేవంత్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేతగా సీడబ్ల్యూసీ తీర్మానం చేసింది.

సీడబ్ల్యూసీ సమావేశం అనంతరం ఆ పార్టీ నేత కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ... రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా ఉండాలని తామంతా కోరుకుంటున్నామన్నారు. ఇది వర్కింగ్ కమిటీ అభ్యర్థన అన్నారు. ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ కృషిని కూడా సీడబ్ల్యూసీ కొనియాడినట్లు చెప్పారు.


బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య - 387/2006
సెంట్రల్ జోన్
బ్రాహ్మణ వధూవరుల ఉచిత పరిచయ వేదిక
తేది.14-7-2024
వేదిక : శ్రీ త్యాగరాజగాన సభ మినీ హాల్
చిక్కడపల్లి, హైదరాబాద్.
వివాహ పరిచయ వేదిక
Dt:14/07/2024
వేదిక :త్యాగరాయ గాన సభ
చిక్కడపల్లి - హైదరాబాద్
అప్లికేషన్ రిజిస్ట్రేషన్ చార్జెస్ 300/-
అర్చకులకు,పురోహితులకు
100 మాత్రమే
కొరియర్ చార్జీలు అదనం
అప్లికేషన్ ఆఖరు తేది-30-6-24

కె. నారాయణ రావు
9000513982
BMIC Vice
Chairman

# ఈ స్క్రబ్‌తో బ్యూటీ పార్లర్ అవసరం లేకుండానే తెల్లగా మిలమిల మెరిసిపోతారు



చాలా మంది తమ ముఖాన్ని కాంతివంతంగా, మెరిసేలా చేసేందుకు షాపుల్లో విక్రయించే ఖరీదైన కెమికల్ ఆధారిత బ్యూటీ ప్రొడక్ట్సను కొనుగోలు చేసి వాడుతుంటారు. కానీ ప్రతి ఒక్కరూ అలాంటి ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ కొనుగోలు చేసి ఉపయోగించలేరు.

ఇప్పుడు చాలా మంది సహజ మార్గాల వైపు మొగ్గు చూపుతున్నారు. మన ఇంటి వంటగదిలో లభించే ఉత్పత్తులతో తమ చర్మ సౌందర్యాన్ని కూడా మెరుగుపరుచుకోవాలనుకుంటున్నారు.

మీరు మీ చర్మాన్ని రసాయన రహిత ఉత్పత్తులతో చికిత్స చేసినప్పుడు, మీ చర్మం ఎక్కువ కాలం యవ్వనంగా మరియు ఆరోగ్యంగా కనిపిస్తుంది. ఒకరి ముఖం డల్ గా కనిపించేలా చేసేది డెడ్ స్కిన్ సెల్స్.

ఈ మృతకణాలను తొలగించడానికి స్క్రబ్బింగ్ అవసరం. కిచెన్‌లో డెడ్ స్కిన్ సెల్స్‌ను తొలగించడంలో సహాయపడే అనేక పదార్థాలు ఉన్నాయి. ఆ ఉత్పత్తులతో రెగ్యులర్ మెయింటెనెన్స్ ఇస్తే పార్లర్ కు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఇప్పుడు చర్మ కాంతిని పెంచే మరియు చర్మాన్ని అందంగా కనిపించేలా చేసే కొన్ని సహజమైన ఫేస్ స్క్రబ్‌లను చూద్దాం.

**5 బెస్ట్ హోంమేడ్ ఫేస్ స్క్రబ్స్:**

**1. ఓట్ మీల్ మరియు తేనె స్క్రబ్**

**అవసరమైనవి:** ఓట్ మీల్ పొడి - 2 టేబుల్ స్పూన్లు, తేనె - 1 టేబుల్ స్పూన్, పెరుగు - 1 టేబుల్ స్పూన్.

**ఉపయోగించే విధానం:**

ముందుగా ఓట్ పౌడర్, తేనె, పెరుగును ఒక గిన్నెలోకి తీసుకుని చిక్కటి పేస్ట్‌లా కలపాలి. ముఖం తేమగా మారిన తర్వాత తయారుచేసుకున్న పేస్ట్ ను ముఖానికి పట్టించి, కాసేపు మృదువుగా మసాజ్ చేసి 10 నిమిషాల పాటు నాననివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని కడుక్కోవాలి.

**2. బొప్పాయి మరియు తేనె స్క్రబ్:**

**అవసరమైనవి:**

పండిన బొప్పాయి - 2 టేబుల్ స్పూన్లు, తేనె - 1 టేబుల్ స్పూన్.

**ఉపయోగించే విధానం:**

పండిన బొప్పాయిని ఒక గిన్నెలో మెత్తగా చేసి అందులో తేనె కలపాలి.

తర్వాత నీళ్లతో ముఖం కడుక్కుని తుడవాలి.

ఆ తర్వాత సిద్ధం చేసుకున్న బొప్పాయి గుజ్జును ముఖానికి పట్టించి కాసేపు మృదువుగా మసాజ్ చేసి 10-15 నిమిషాల పాటు అలాగే ఉంచాలి.

తర్వాత చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి.

**3. అరటి మరియు చక్కెర స్క్రబ్ :**

**అవసరమైనవి:**

పండిన అరటిపండు - 1, చక్కెర - 1 టేబుల్ స్పూన్.

**ఉపయోగించే విధానం:**

ముందుగా బాగా పండిన అరటిపండును గుజ్జు చేయాలి. తర్వాత పంచదార కలపాలి. ఆ తర్వాత మీ ముఖం కడుక్కోండి, అరటిపండును తడిగా ఉన్న ముఖంపై అప్లై చేసి, కొద్దిసేపు మృదువుగా మసాజ్ చేసి కొన్ని నిమిషాల పాటు నాననివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని కడుక్కోవాలి.

**4. కంట్రీ షుగర్ మరియు హనీ స్క్రబ్**

**అవసరమైనవి:** దేశీ చక్కెర - 2 టేబుల్ స్పూన్లు, తేనె - 1 టేబుల్ స్పూన్.

**ఉపయోగించే విధానం:**

ముందుగా ఒక గిన్నెలో పంచదార, తేనె వేసి కలపాలి. ముఖం కడిగిన తర్వాత, తడిగా ఉన్న ముఖంపై దీన్ని అప్లై చేసి, కాసేపు మృదువుగా మసాజ్ చేయాలి. 3 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం కడుక్కోవాలి.

**5. కాఫీ స్క్రబ్**

**అవసరమైనవి:**

కాఫీ పొడి - 2 టేబుల్ స్పూన్లు, ఆలివ్ నూనె లేదా కొబ్బరి నూనె - 2 టేబుల్ స్పూన్లు.

**ఉపయోగించే విధానం:**

ముందుగా ఒక గిన్నెలో కాఫీ పౌడర్ తీసుకుని అందులో ఆలివ్ ఆయిల్ లేదా కొబ్బరి నూనె కలిపి పేస్ట్ లా చేసుకోవాలి.

# మానసిక ఆరోగ్యాన్ని పణంగా పెట్టే ఆహారాలు




అల్ట్రా ప్రాసెస్ చేయబడిన ఆహారాలు చాలా మంది వ్యక్తుల ఆహారంలో ఒక భాగం అయింది. ప్రస్తుతం మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది అల్ట్రా ప్రాసెస్ చేయబడిన ఆహారాన్నే తీసుకుంటున్నారు. అయితే ప్రాసెస్డ్ చేయబడి న ఫుడ్ తినడం వల్ల వచ్చే సమస్యల గురించి ఇప్పటికే చాలా విషయాలు తెలుసుకున్నాం. అల్ట్రా ప్రాసెస్ చేయబడిన ఆహారాలు తినడం వల్ల చాలా మంది మానసిక ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి వాటికి గురవుతున్నారని ఇటీవల పలు పరిశోధనల్లో తేలింది. ముఖ్యంగా భారత దేశంలో ఈ సమస్య బాగా పెరిగింది.

**ఇండియాలో విపరీతంగా పెరిగిపోయిన ప్రాసెస్డ్ ఫుడ్:** రోజు రోజుకూ ఇండియాలో అల్ట్రా ప్రాసెస్డ్ చేయబడిన ఆహారం తినే వారు ఎక్కువ అవుతూనే ఉన్నారు. ఈ అలవాటు విపరీతంగా పెరిగి పోయింది. ముఖ్యంగా సిటీలు, నగరాల్లో ఈ సమస్య అధికంగా ఉంది. సరైన సమయం లేని కారణంగా చాలా మంది ఈ ప్రాసెస్ చేయబడిన ఆహారాన్నే తీసుకుంటున్నారు. దీంతో లేని పోని సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ఈ ప్రాసెస్డ్ ఫుడ్ కారణంగా భారత దేశంలో చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారని ఇటీవల చేసిన అధ్యయనాల్లో వెల్లడైంది.

**ఒత్తిడి, ఆందోళనకు గురి చేస్తుంది:** బేవరేజ్, చిప్స్, ఇతర రకాల స్నాక్స్, రెడీ టూ మీల్స్, షుగర్ ఉన్న ఆహార పదార్థాలు, చాక్లెట్స్ వంటి రక రకాల ప్రాసెస్డ్ ఫుడ్ తిని లేని పోని అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటు న్నారు. ప్రాసెస్డ్ ఫుడ్ లో ఉపయోగించిన కొన్ని రసాయనాలు ఒత్తిడి, ఆందోళన కలిగిస్తున్నా యని వెల్లడైంది. వీటి ప్రభావం ఎమోషన్స్ పై కూడా పడుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు, యువత ఈ ఆహారాలను ఎక్కువగా తీసుకుంటున్నారు.

**అనేక అనారోగ్య సమస్యలు:** ఇలాంటి ఆహారాలు తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. ఎందుకుంటే ఇవి తొందరగా అరగవు. అలాగే రక్త పోటు, డయాబెటీస్, క్యాన్సర్లు, థైరాయిడ్, చర్మ సమస్యలు, ఊబకాయం, రక్త హీనత, రోగ నిరోధక శక్తిని నశింప జేయడం వంటి వాటిని ఎదుర్కోనాల్సి ఉంటుంది. వీటి ప్రభావం కాస్త మానసిక స్థితిపై చూపిస్తుంది. ఇలా అనేక కారణాల వల్ల ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నారు. ఇవి కాస్తా డిప్రెషన్ కు గురి చేసి ప్రాణాలు తీసుకునేంత వరకూ వెళ్తుంది.

**మెదడుపై తీవ్ర ప్రభావం:** ఇండియాలో విపరీతంగా ప్రాసెస్డ్ చేసిన ఆహారాన్ని తీసుకుంటున్నట్టు పలు అధ్యయనాల్లో తేలింది. ఈ ప్రాసెస్ చేసిన ఆహారం కారణంగా మనకు తెలియకుండా వివిధ అనారోగ్య సమస్యల బారిన పడతాం. ఈ ఫుడ్ నిల్వ ఉండటానికి ఇందులో రకరకాల కెమికల్స్ ను ఉపయోగిస్తూంటారు. వీటి వల్ల ఈ ఆహారాన్నే తీసుకోవాలి అనిపిస్తుంది. ఇవి మెదడుపై ప్రభావం చూపిస్తుంది. దీంతో మూడ్ స్వింగ్స్ మారుతూ ఉంటాయి. ఈ

# మల్టీగ్రెయిన్ పిండితో చేసిన రోటీని తింటున్నారా?



రోటీ మన ఆహారంలో ముఖ్యమైన భాగం, మనం రోజుకు మూడు సార్లు తినడానికి ఇష్టపడతాము. చాలా మంది రోటీ చేయడానికి గోధుమ పిండిని ఉపయోగించటానికి ఇష్టపడతారు, అయితే కొంతమంది గోధుమ పిండికి బదులుగా మల్టీగ్రెయిన్ పిండిని ఉపయోగించడం ప్రారంభించారు. మల్టిగ్రెయిన్ ఫ్లోర్ అంటే అనేక పిండిని కలిపి తయారు చేసిన రోటీ అని అర్థం. డైటీషియన్ లవ్లీన్ కౌర్ ప్రకారం, జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచడానికి మల్టీగ్రెయిన్ ఫ్లోర్ రోటీలను తీసుకోవడం మానేయడం ఉత్తమం.

మీరు గోధుమ లేదా మిల్లెట్‌తో రోటీని తయారు చేసినా, బహుళ ధాన్యపు పిండితో రోటీని తయారు చేయవద్దు. ఎందుకంటే ప్రకృతి మనకు ఒక్కొక్కటి ఇచ్చింది. ఒక్కో పిండిని ఒక్కోసారి తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, జొన్నలు, రాగి లేదా గోధుమ పిండితో చేసిన రోటీలను మాత్రమే తినండి. మల్టీగ్రెయిన్ రోటీని తీసుకోవడం ఆరోగ్యానికి ఎలా హానికరమో వివిధ నిపుణుల నుండి తెలుసుకుందాం.

**ఆరోగ్యంపై మల్టీగ్రెయిన్ పిండి ప్రభావం**

మల్టీగ్రెయిన్ పిండిని ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరం ఫైబర్, ఐరన్ ఇతర ముఖ్యమైన పోషకాలను గ్రహించడంలో ఆటంకం కలిగిస్తుంది. ప్రతి రకమైన ధాన్యం లో ప్రత్యేకమైన ఎంజైమ్‌లు ఉంటాయి, వాటిని విడిగా తినడం జీర్ణ సమస్యలను పరిష్కరించడంలో సహాయ పడుతుంది. మీకు దీర్ఘకాలిక ప్రేగు సమస్యలు ఉంటే, బహుళ ధాన్యాల రొట్టెలను తినవద్దు.

ప్రకృతి వ్యక్తిగత ధాన్యాలను సృష్టించింది, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని వేరుగా ఉంచడం మంచిది. రాగులు కాల్షియం, మిల్లెట్ ఐరన్, జొన్నలు భాస్వరం అందిస్తుంది. ఈ ధాన్యాల న్నింటినీ విడిగా తినండి. అవి బాగా శోషించబడతాయి. ఎక్కువ ధాన్యాలు కలపడం వల్ల మీ జీర్ణక్రియ దెబ్బతింటుంది.

**మీరు మల్టీగ్రెయిన్ పిండిని తినాలా?**

మల్టీగ్రెయిన్ రోటీని డైట్‌లో చేర్చుకోవడం వల్ల ఎలాంటి హాని ఉండదని నిపుణులు తెలి పారు. దక్షిణాసియా ఆహారంలో ఇది ప్రధాన ధాన్యం. ఈ ధాన్యాన్ని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి, ఇది సాంప్రదాయ గోధుమల కంటే ప్రాధాన్యతనిస్తుంది.

మల్టీగ్రెయిన్ పిండితో తయారుచేసిన రోటీస్ లో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఆకలిని తీర్చుతుంది. ఈ పిండితో చేసిన బ్రెడ్‌ని తీసుకోవడం వల్ల బరువు కూడా అదుపులో ఉంటుంది. వివిధ ధాన్యాల కలయిక విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో సహా అవసరమైన పోషకాలను అందిస్తుంది.

# మీరు ఏది తిన్నా అది చాలా ఉప్పగా ఉందా?



కొందరికి నోట్లో చాలా ఉప్పగా ఉంటుంది. ఏది తిన్నా ఉప్పగా ఉంటుంది. ఇలా ఎవరికైనా నోరు ఉప్పగా ఉండడానికి చాలా కారణాలు ఉండవచ్చు. వాటిలో ఉప్పు ఎక్కువగా తీసుకోవడం, డీహైడ్రేషన్, లాలాజల గ్రంథి ఇన్ఫెక్షన్, జలుబు లేదా ఫ్లూ, సైనస్ సమస్యలు, ఆల్కహాల్ లేదా కెఫిన్ అధికంగా తీసుకోవడం, యాంటీ థైరాయిడ్ మందులు, హీమోథెరపీ మరియు అలర్జీలు ఇలాంటి అనేక సమస్యలకు దారితీస్తాయి.

అదనంగా, విటమిన్ బి12 మరియు జింక్ వంటి పోషకాల లోపం వంటి ఇతర కారణాల వల్ల ఒక వ్యక్తి యొక్క నోరు చాలా ఉప్పగా ఉంటుంది. కొన్ని సహజమైన మరియు ఆయుర్వేద నివారణలతో నోరు ఉప్పగా ఉండేటటువంటి సమస్యను నయం చేయవచ్చు. ఇప్పుడు వాటిని వివరంగా చూద్దాం.

మీరు ఏ సమస్య ఎదుర్కొన్నా, మీరు మొదట మూలకారణాన్ని తెలుసుకోవాలి మరియు దానిని సరిదిద్దడానికి ప్రయత్నించాలి. మరియు సమస్యకు నివారణ దాని మూల కారణాన్ని పరిష్కరించడం. వివిధ రకాల వ్యాధులు నోటిలో ఉప్పు రుచిని ప్రేరేపిస్తాయి. కాబట్టి కారణాన్ని కనుగొనడం చికిత్సకు మొదటి దశ.

**పొటాషియం పుష్కలంగా ఉండే ఆహారాలు మంచివి**

అతి సాధారణ కారణం ఎక్కువగా ఉప్పు తీసుకోవడం. కాబట్టి, ఆహారంలో ఉప్పు పరిమాణాన్ని తగ్గించాలి మరియు పొటాషియం అధికంగా ఉండే ఆహారాన్ని ఆహారంలో చేర్చాలి. ఎండిన ఆప్రికాట్లు, జీడిపప్పు, ఎండుద్రాక్ష, అత్తి పండ్లను, అవకాడో, ఎండుద్రాక్ష, కివి, పీచెస్, బచ్చలికూర, దుంపలు, కాలే, బ్రస్సెల్స్ మొలకలు, గుమ్మడికాయ, గ్రీన్ బీన్స్, పెరుగు, బ్రోకలీ, స్క్వాష్, వైట్ బీన్స్, కాంటాలౌప్, లెగ్యూమ్‌లు పుష్కలంగా ఉన్నాయి. ఇలాంటి ఆహారాలు ఎక్కువగా తీసుకోవడం మంచిది.

అదనంగా, డీహైడ్రేషన్ మరియు తగినంత నీరు త్రాగకపోవడం కూడా దీనికి ఒక కారణం, కాబట్టి మీరు ప్రతిరోజూ కనీసం 3 లీటర్ల నీరు త్రాగాలి.

**నోటిలో ఉప్పు రుచిని ఎలా వదిలించుకోవాలి?**

కింది చిట్కాలు మరియు ఉపాయాలు మీ నోటిలో ఉప్పు రుచిని వదిలించుకోవడానికి మీకు సహాయ పడతాయి. మీరు ఈ దశలను క్రమం తప్పకుండా అనుసరిస్తే, మీరు తక్షణ పరిష్కారం పొందవచ్చు.

మద్యం సేవించడం తగ్గించండి. మీరు మద్యపానానికి దూరంగా ఉండగలిగితే, ఇది మరింత త్వరగా పరిష్కరించబడుతుంది.

ఆహారంలో ఉప్పు తగ్గించి, నీరు తీసుకోవడం పెంచాలి.

కనీసం 3 నెలల పాటు క్రమం తప్పకుండా మల్టీవిటమిన్ సప్లిమెంట్లను తీసుకోండి.

పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండండి.

మసాలా మరియు వేడి ఆహారాలకు దూరంగా ఉండండి.

తరచుగా చల్లటి నీటితో పుక్కిలించండి.

ఉప్పగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి.

ఇది టూత్‌పేస్ట్ వల్ల వస్తుందని మీకు అనిపిస్తే, మీ టూత్ బ్రష్ మరియు టూత్‌పేస్ట్‌ను మార్చండి.

రోజుకు కనీసం 4 సార్లు నోరు కడుక్కోవాలి.

**అదనపు యూరిక్ యాసిడ్ నోటిలో ఉప్పు రుచిని కలిగిస్తుందా?**

అవును, శరీరంలో యూరిక్ యాసిడ్ అధిక స్థాయిలో ఉంటే, అది నోటిలో లవణం రుచిని ప్రేరేపిస్తుంది. బహుశా ఆహారంలో ఇప్పటికీ ఎక్కువ ఉప్పు సీరం యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం, జుట్టు రాలడం మరియు జుట్టు అకాల బూడిద రంగులోకి మారవచ్చు. మరియు అధిక యూరిక్ యాసిడ్ గౌట్‌కు కారణమవుతుంది. కాబట్టి దీన్ని సరిచేయడానికి, ఉప్పు తీసుకోవడం తగ్గించడంతో పాటు, గౌట్ చికిత్స మరియు ప్రతిరోజూ కనీసం 3 లీటర్ల నీరు త్రాగాలి.

**ఆయుర్వేదం ఏం చెబుతోంది?**

శరీరంలోని కఫం అణువుల పరిమాణం పెరగడం వల్ల నోటిలో అధిక ఉప్పు రుచి ఏర్పడుతుంది. సాధారణంగా ఇది నోటిలో రెండు రకాల రుచులను ప్రేరేపిస్తుంది.

**ఉప్పు రుచి**

ఇప్పుడు ఉప్పు రుచి గురించి వివరంగా మాట్లాడుదాం. కఫా మరియు పిట్టా అధికంగా ఉండే ఆహారాలు నోటిలో ఉప్పు రుచిని కలిగిస్తాయని ఆయుర్వేదం నమ్ముతుంది. అందువల్ల, ఆయుర్వేదం మొదటి చికిత్సగా ఉప్పు మరియు లవణం గల ఆహారాన్ని తగ్గించాలని సిఫార్సు చేస్తుంది. కఫా మరియు పిత్త దోషం ఉన్నవారికి నివారణలు:

ఉప్పు, ఉప్పగా ఉండే ఆహారాన్ని తగ్గించండి.

జీర్ణశక్తిని పెంచడానికి చేదు మరియు ఘాటైన మూలికలను ఆహారంలో చేర్చుకోండి.

కాలేయాన్ని సరిచేసే మందులు

పిట్టా మరియు కఫాను శాంతింపజేసే మందులు

**నోటిలో ఉప్పు రుచిని తగ్గించే మూలికలు:**

ఏలకులు, దాల్చిన చెక్క, మిరియాలు, ఉసిరికాయ.

**నోటిలో ఉప్పు రుచికి సహజ నివారణలు:**

పై మూలికలను వివిధ రకాలుగా తయారుచేసి తీసుకోవడం ద్వారా నోటిలోని ఉప్పు రుచిని దూరం చేసుకోవచ్చు. ఇప్పుడు ఆ హెర్బల్ ఉత్పత్తులను ఎలా వినియోగించాలో చూద్దాం.

**దాల్చిన చెక్క టీ**

2 గ్రాముల దాల్చిన చెక్క పొడిని తీసుకోండి. ఒక పాత్రలో ఒక గ్లాస్ నీళ్ల పోసి అందులో దాల్చిన చెక్క పొడి వేయాలి. ఈ నీటిని 5 నిమిషాలు బాగా మరిగించి వడగట్టాలి. తర్వాత గోరువెచ్చగా ఉండగానే దానికి 1 టీస్పూన్ తేనె కలుపుకుని తాగాలి. కనీసం 10 రోజుల పాటు ఈ డ్రింక్ ను నిరంతరం తాగడం వల్ల నోటిలో ఉప్పు రుచి సమస్య నుండి శాశ్వతంగా బయటపడవచ్చు.

**ఏలకులు:** ఏలకులు సువాసనగల సుగంధ ద్రవ్యం. నోటిలో నమలడం వల్ల నోటి రుచి మారుతుంది. ముఖ్యంగా నోటిలోని లవణీయతను తగ్గించడంలో ఇది ఎంతగానో సహకరిస్తుంది.

**గూస్బెర్రీ :** నోటిలోని ఉప్పు రుచిని పోగొట్టడానికి ఉసిరికాయ ఒక అద్భుతమైన ఔషధం. ఉసిరికాయను జ్యూస్ చేసి లేదా అలాగే తినవచ్చు. కానీ దాని కోసం మీరు 30 రోజుల పాటు రోజూ రెండుసార్లు ఉసిరికాయను తినాలి.

# ఈ ప్రోటీన్ ఫుడ్స్ తింటే షుగర్ వ్యాధి కంట్రోల్ అవుతుంది..



షుగర్ ఉన్నవారు వారి హెల్త్, ఫుడ్.. రెండింటిపై కేర్ తీసుకోవాలి. ఎందుకంటే, ఆహారంలో హెచ్చుతగ్గులు ఉంటే.. అది రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. ఇలా సరైన ఆహారం తీసుకుని మందులు వాడితే షుగర్‌ని కంట్రోల్ చేసుకోవచ్చు. అయితే, చాలా మంది డయాబెటిక్ డైట్ గురించి మాట్లాడేటప్పుడు కార్బోహైడ్రేట్స్, కొవ్వుల మాత్రమే తీసుకోవాలంటారు. కానీ, ప్రోటీన్ తీసుకోవడం కూడా ముఖ్యం. ముఖ్యంగా, ఆహారం నుంచి లభించే ప్రోటీన్స్‌ని తీసుకోవడం చాలా ముఖ్యం. కానీ, ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటే కిడ్నీ దెబ్బతింటుంది. కాబట్టి, దీని గురించి డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది. ప్రోటీన్ ఉన్న ఫుడ్స్ షుగర్ పేషెంట్స్‌కి మంచిది.

**హోల్ గ్రెయిన్స్..** వారానికి ఐదు కప్పుల హోల్ గ్రెయిన్స్ తీసుకోవడం మంచిది. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. కడుపు నిండుగా ఉంటుంది. ఎక్కువగా తినలేరు. బరువు కంట్రోల్ అవుతుంది. దీంతో ఊబకాయం ప్రమాదం తగ్గుతుంది. షుగర్‌ని కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తుంది.

**గుడ్లు..** టైప్ 2 డయాబెటిస్‌తో బాధపడేవారు రోజుకి రెండు గుడ్లు తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గి లిపిడ్స్ మెరుగ్గా చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను, రక్తపోటుని కంట్రోల్ చేసుకోవచ్చు.

**చికెన్...** చికెన్ కూడా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. హైపోగ్లైసీమిక్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. మధుమేహాన్ని నియంత్రించడానికి ఇతర ప్రోటీన్ సోర్సెస్ కంటే చికెన్ మంచిదని అధ్యయనాలు చెబుతున్నాయి.

**చేపలు..** చేపలు, సముద్రపు ఆహారం తీసుకునేవారు డయాబెటిక్ రెటినోపతితో బాధపడే అవకాశాలు తక్కువగా ఉన్నాయని అధ్యయనాలు కనుగొన్నాయి.

**లో ఫ్యాట్ మిల్క్ ప్రోడక్ట్స్..** లో ఫ్యాట్ మిల్క్ ప్రోడక్ట్ ఆరు నెలల పాటు తీసుకుంటే ఇన్సులిన్ నిరోధకత మెరుగవుతుంది. దీని వల్ల శరీర బరువు, లిపిడ్స్‌పై ఎలాంటి ప్రభావం చూపదు.

**సీడ్స్..** కొన్ని సీడ్స్‌లో కేలరీలు తక్కువ, ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని సాయంత్రం స్నాక్‌గా తీసుకోవచ్చు. టైప్ 2 డయాబెటిస్‌లో బాదం, వాల్‌నట్స్, పొద్దుతిరుగుడు గింజల్లో రక్తంలో చక్కెర స్థాయిలని మెరుగ్గా చేస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

**సోయా ప్రోడక్ట్స్..** తియ్యని సోయా ఉత్పత్తులు, ఐసోఫ్లేవోన్స్ టైప్ 2 డయాటిస్‌లో రక్షణగా పనిచేస్తాయి. అయితే సోయా ప్రోడక్ట్స్‌ని ప్రాసెస్ చేసిన సోయా పాలు, సోయా స్నాక్స్‌కి దూరంగా ఉండాలి. ఇందులోని చక్కెర శాతం గ్లూకోజ్ స్థాయిలను పెంచుతాయి.

# నేరేడు పండ్లు తినడం వల్ల ఉపయోగాలు



నేరేడు పండ్లు. వీటిని తినడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు వున్నాయి. ఇవి తినేవారు దంత సమస్యలను తగ్గించుకోవచ్చు. ఇవి దంతాలను మరియు చిగుళ్లను బలంగా చేస్తుంది. నోటి సమస్యలను తగ్గిస్తుంది. నోటిలో కురుపులు పుండ్లగా చెప్పబడే నోటి అల్సర్లను నివారిస్తుంది. దంతక్షయాన్ని తగ్గిస్తుంది. ఇంకా నేరేడు పండ్లతో కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.

విటమిన్ సి మరియు ఐరన్ యొక్క అద్భుతమైన మూలం, ఈ పండు హిమోగ్లోబిన్ కౌంట్‌ను పెంచుతుంది.

ఈ నేరేడు పండు పురుషులు తింటే అవసరమైన శక్తిని పెంచుతుంది.

నేరేడు పండు జీర్ణ శక్తిని మెరుగుపరిచి కడుపులో ఏర్పడే గ్యాస్ వంటి సమస్యలను అడ్డుకుంటుంది.

నేరేడు పండ్లు తింటే మలబద్ధకంతో పాటు మూత్ర సంబంధిత సమస్యలను దూరం చేసుకోవచ్చు.

అస్తమా, ఊపిరితిత్తుల సమస్యలను దూరం చేయడంలో నేరేడు పండ్లు ఉపయోగపడతాయి.

చర్మ వ్యాధులను, చర్మంపై వచ్చే తెల్లటి మచ్చలను తగ్గించేందుకు నేరేడు ఆకులు ఔషధంలా పనిచేస్తాయి.

కీళ్లనొప్పులను, లివర్ సమస్యలను తగ్గించేందుకు నేరేడు ఎంతగానో దోహదపడుతాయి.

వీటిలో పొటాషియం పుష్కలంగా ఉన్నందున అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

సున్నా కొలెస్ట్రాల్, అధిక ఫైబర్ కంటెంట్, తక్కువ క్యాలరీల కారణంగా వీటిని తినేయవచ్చు.

## జనసేన కార్యాలయంలో రామోజీరావుకు ఘన నివాళి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని రింగ్ రోడ్ లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావుకు ఘనంగా అంజలి ఘటించారు. టిడిపి జనసేన బిజెపి నాయకులు నివాళు లర్పించారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మౌనం పాటించారు. జోహార్ జోహార్ రామోజీరావు అంటూ పెద్ద ఎత్తున నినాదలు చేశారు ఆయన సేవలను కొనియాడారు .మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం నాయకులు పీలా గోవింద సత్యనారాయణ జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మల్ల సురేంద్ర బొడ్డేడ జోగినాయుడు పీల నాగ శ్రీను దులం గోపి భీమరశెట్టి చిన్ని కృష్ణ బుద్ధ రాజేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు .. గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు ఎంతోమందికి స్ఫూర్తిదాతని కొనియాడారు వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు.. అటువంటి వ్యక్తి మరణం తీరని లోటు అన్నారు.

## శ్రీ వీరాంజనేయస్వామి జయంత్యుత్సవాల్లో దాడి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ వీరాంజనేయస్వామి వారి జయంతి ఉత్సవాలలో భాగంగాబైపాస్‌లోని తోటాడ రోడ్డు జంక్షన్ వద్ద కొలువైన శ్రీ వీరాంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు కొణతాల శ్రీనివాసరావు (లల్లీ) ఆధ్వర్యంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ శనివారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన రత్నాకర్‌ని ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి శాలువతో ఘనంగా సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వీరాంజనేయస్వామి వారికి రత్నాకర్ శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించి స్వామి ఆశీస్సులు అందుకున్నారు.

## రామోజీ రావు మృతి సినీ, పాత్రికేయ రంగాలకు తీరని లోటు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని స్థానిక ఎన్టీర్ సర్కిల్ వద్ద స్వర్గస్తులైన ఈనాడు అధినేత రామోజి రావు చిత్రపటానికి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపరెడ్డి పరమేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ సినీ పాత్రికేయ రంగాలకు రామోజీరావు చేసిన సేవలు అపూర్వమని అన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. .ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కూటమికి శుభాకాంక్షలు : ప్రియాంక దండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించింది, కూటమి పార్టీల మీద చాలా పెద్ద బాధ్యత ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రియాంక దండి అన్నారు. రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి అప్పులు చేస్తూనే ప్రభుత్వాలను నడిపారని, ఆదాయం పెంచే దిశగా అడుగులు వెయ్యాలని, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధానిగా మళ్లీ బాధ్యతలు చేపడుతున్నారు అంటే మన రాష్ట్రం నుండి టీడీపీ, జనసేన మద్దతు కీలకంగా ఉందని, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించిన మీరు ఎన్ డి ఏ కూటమిలో కొనసాగడానికి నిర్ణయించుకున్నారు, మీ నిర్ణయాన్ని గౌరవిస్తూ కేంద్ర మంత్రి పదవుల కోసమే కాకుండా రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు కూడ సాధించాలని ప్రియాంక కోరారు.

# అంగన్వాడి టీచర్ ఎమ్మెల్యే ఎలా అయ్యారు...?

**రంపచోడవరం, (విశాఖ సమాచారమ్):** నెలకు పదకొండున్నర వేలు జీతం తీసుకునే అంగన్వాడీ టీచర్ ఉద్యోగం పోయింది. ఆ అమ్మాయికి జరిగిన అన్యాయాన్ని గుర్తించి రెండు నెలల వ్యవధిలోనే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తమ పార్టీ టికెట్ ఇచ్చారు. మూడు పదులు వయసు రాకుండానే మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఆ అమ్మాయి ఎమ్మెల్యేగా గెలిచారు.పదిహేను సంవత్సరాలుగా గెలుపు ఎరగని రంపచోడవరం నియోజవర్గంలో టిడిపి జెండా ఎగరవేశారు. రాజకీయాల్లో ఏదైనా సాధ్యమవుతుందని నిరూపించారు. రాష్ట్రంలోనే చిన్న వయసు ఎమ్మెల్యేగా రికార్డుకు ఎక్కారు. ఎవరైతే ఉద్యోగం తీయించారో వారినే బెదిరిపోయే స్థాయికి వచ్చారు. ఎన్నో ఆసక్తికరమైన విషయాలు దాగిఉన్న ఈ చిన్న వయసు ఎమ్మెల్యే పేరు మిరియాల శిరీష దేవి.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం నియోజవర్గం రాజవొమ్మంగి మండలంలో ఒక అంగన్వాడీ టీచర్ గా ఈ అమ్మాయి పనిచేసేవారు. అయితే ఈమె భర్త విజయ భాస్కర్ టిడిపిలో చురుకైన పాత్ర పోషించారు. అలాగని ఆయనది పెద్ద పదవి ఏమీ కాదు. రంపచోడవరం నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు. అయితే భర్త టిడిపిలో పనిచేస్తుంటే భార్య అంగన్వాడి టీచర్ గా ఎలా



పనిచేస్తారని ఆ నియోజకవర్గాన్ని శాసించే ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ అభ్యంతరం పెట్టారు.సిడిపిఓ దగ్గరికి వెళ్లి ఆమెను తొలగించకపోతే మిమ్మల్ని సస్పెండ్ చేయిస్తానని బెదిరించారు. ఈ పరిస్థితిని గమనించి ఎవరో ఉద్యోగం నుంచి తీయించడం ఏమిటని తానే గత ఏడాది డిసెంబర్లో అంగన్వాడి ఉద్యోగానికి రాజనామా చేసారు. భర్తతో కలిసి టిడిపి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడం మొదలుపెట్టారు. బిఈడి చదవడంతో పాటు ప్రజలను ఆకట్టుకునే విధంగా మాటతీరు ఉండటం ఈ అమ్మాయికి కలసి వచ్చింది. తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు పొందారు.అది ఏ స్థాయిలో అంటే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పిలిచి టిక్కెట్ ఇచ్చే స్థాయికి. 2009లో ఏర్పడిన ఈ రంపచోడవరం నియోజవర్గంలో ఇప్పటివరకు టిడిపి జెండా ఎగరలేదు. 2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందిగా 2014, 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థులు గెలుపొందారు. ఈ పరిస్థితుల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని టిడిపి మొదటగా ఓడిపోయే నియోజకవర్గం రంపచోడవరం గా అందరూ భావించారు. కాని పరిస్థితులు పూర్తిగా తారుమయ్యాయి. 9,139 ఓట్ల మెజారిటీతో విజయ ఢంకా మోగించారు.

రంపచోడవరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా ఉన్న కడియం మండలం వేమగిరి కి చెందిన రాష్ట్ర టిడిపి బిసి సెల్ ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలవడానికి ఎమ్మెల్యే శిరీష దేవి శుక్రవారం ఆయన స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా శిరీష దేవి స్థానిక విలేకరులతో తన రాజకీయ ప్రవేశాన్ని పై విధంగా వివరించారు. రాజకీయాల్లో ఎప్పుడైనా ఏమైనా జరగవచ్చనే నానుడును ఈ అమ్మాయి నిజం చేశారు. కోస్తా జిల్లాలలో అధిక విస్తీర్ణం గల నియోజకవర్గమైన రంపచోడవరం ప్రజలకు ఈ బుల్లి ఎమ్మెల్యే మెరుగైన పరిపాలన అందించాలని ఆశిద్దాం.

# 'అంతర్జాతీయ యోగా దినోత్సవం 2024' ప్రచార సన్నాహాలను సమీక్షించిన ఐ & బి, ఆయుష్ శాఖ కార్యదర్శులు

2023, 2024 సంవత్సరాల 'అంతరాష్ట్ర యోగా దివస్ మీడియా సమ్మాన్ అవార్డులు' ఈ ఏడాది ప్రదానం

**న్యూదిల్లీ:** 'అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఐడీవై) 2024' నిర్వహణ కోసం సమాచార & ప్రసార మంత్రిత్వ శాఖ (ఐ & బి), ఆయుష్ మంత్రిత్వ శాఖ సన్నాహాలు ప్రారంభించాయి. ఐ& బి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు, ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కోటేచా మీడియా & ప్రచార కార్యక్రమాల సన్నాహాలను ఈ రోజు సమీక్షించారు. ఏటా జూన్ 21న "అంతర్జాతీయ యోగా దినోత్సవం" నిర్వహిస్తారు.

యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రచారం చేయడంతో పాటు 'కామన్ యోగా ప్రొటోకాల్‌'పై (సీవైపీ) అవగాహన కల్పించడానికి సమాచార & ప్రసార మంత్రిత్వ శాఖలోని మీడియా విభాగాలు విభిన్న కార్యక్రమాలు నిర్వహించడానికి సిద్ధమవుతున్నాయి. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ప్రసార భారతి, న్యూ మీడియా వింగ్ సహా వివిధ మీడియా విభాగాలు కీలక కార్యకలాపాలను రూపొందిస్తున్నాయి.

దూరదర్శన్ (డీడీ)/ఆల్ ఇండియా రేడియో (ఎయిర్) ద్వారా వివిధ కార్యక్రమాలను ప్రసార భారతి ప్రసారం చేస్తుంది. ఉదయం పూట ప్రత్యేక ప్రత్యక్ష ప్రసారాలతో పాటు యోగా నిపుణులతో కార్యక్రమాలు/ముఖాముఖి వంటివాటిని దూరదర్శన్ ప్రసారం చేస్తుంది.

యోగాను జీవన విధానంగా ప్రోత్సహించే కార్యక్రమాలను ఆకాశవాణి ప్రసారం చేస్తుంది. ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్వయంప్రతిపత్త సంస్థ 'మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా' సహకారంతో ఈ కార్యక్రమాలు రూపొందిస్తుంది. అన్ని మీడియా వేదికల్లో ప్రసారం చేయడానికి 'యోగగీత్'ను ఆయుష్ మంత్రిత్వ శాఖ సిద్ధం చేసింది.

'అంతరాష్ట్ర యోగా దివాస్ మీడియా సమ్మాన్'



(ఏవైడీఎంఎస్) పురస్కారాలతో ప్రైవేట్ మీడియా సంస్థలను సమాచార & ప్రసార మంత్రిత్వ శాఖ ప్రోత్సహిస్తుంది. యోగా సందేశాన్ని వ్యాప్తి చేయడంలో ప్రింట్, టీవీ, రేడియో సంస్థలు చేస్తున్న కృషిని గుర్తించేందుకు మంత్రిత్వ శాఖ 2023 జూన్‌లో ఈ పురస్కారాలను ఏర్పాటు చేసింది. 'బెస్ట్ మీడియా కవరేజ్ ఇన్ యోగా ఇన్ న్యూస్ పేపర్', 'బెస్ట్ మీడియా కవరేజ్ ఇన్ యోగా ఇన్ ఎలక్ట్రానిక్ మీడియా (టీవీ)', 'బెస్ట్ మీడియా కవరేజ్ ఇన్ యోగా ఇన్ ఎలక్ట్రానిక్ మీడియా (రేడియో)' విభాగాల్లో పురస్కారాలు ప్రదానం చేస్తారు. గత ఏడాది అవార్డులతో పాటు ఈ ఏడాదికి సంబంధించిన అవార్డులను ఈ సంవత్సరం యోగా వేడుకలు పూర్తయిన తర్వాతి రోజున అందజేస్తారు.

ఐ & బి మంత్రిత్వ శాఖ సామాజిక మాధ్యమ ఖాతాల ద్వారా 'కుటుంబంతో యోగా' వంటి కార్యకలాపాలను న్యూ మీడియా వింగ్ (ఎన్ఎండబ్ల్యూ) నిర్వహిస్తుంది. కుటుంబంతో కలిసి యోగా చేయడం, యోగాగీత్‌ను ఉపయోగించి రీల్స్ అప్‌లోడ్ చేయడం వంటి పోటీలు పెడుతుంది. దీంతోపాటు 'యోగా క్విజ్ - గెస్ ది ఆసన్' కూడా నిర్వహిస్తుంది. ఐడీవై 2024 పాడ్‌క్యాస్ట్‌ను ప్రసారం చేస్తుంది.

ఐ & బి మంత్రిత్వ శాఖలోని వివిధ మీడియా విభాగాలు, సంస్థలు ఐడీవైకి ముందస్తు సన్నాహాలుగా యోగాపై వర్క్‌షాప్‌లు నిర్వహిస్తాయి. ఉద్యోగుల్లో యోగా అలవాటును ప్రోత్సహించడానికి యోగా శిబిరాలు, సెమినార్లు వంటివి ఏర్పాటు చేస్తాయి.

జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా గుర్తించినప్పటి నుంచి ఏటా ఐడీవై వేడుకల స్థాయి పెరుగుతోంది. యోగాను విశ్వవ్యాప్తం చేయడానికి భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వం వహిస్తున్నారు. 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం 2023 సందర్భంగా, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో 135 దేశాల ప్రతినిధులు పాల్గొన్న వేడుకలకు భారత ప్రధాన మంత్రి నేతృత్వం వహించారు. ఆ యోగా వేడుకల్లో 135 దేశాలు పాల్గొని గిన్నిస్ రికార్డ్ సృష్టించాయి. ఏటా కొత్త కార్యక్రమాలను జత చేస్తూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని భారీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో, భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ సమక్షంలో 15,000 మంది ఔత్సాహికులు పాల్గొని కామన్ యోగా ప్రోటోకాల్ ప్రదర్శించారు.

రక్షణ, విదేశీ వ్యవహారాలు, నౌకాశ్రయాలు & జలమార్గాల మంత్రిత్వ శాఖల ప్రోత్సాహంతో 34 దేశాల్లో 19 నౌకల సిబ్బంది యోగా ప్రదర్శనల్లో పాల్గొన్నారు. దీనిని 'ఓషన్ రింగ్ ఆఫ్ యోగా' అని పిలిచారు. భారతదేశ పరిశోధన స్థావరాలు హిమాద్రి, భారతితో సహా ఆర్కిటిక్ నుంచి అంటార్కిటికా వరకు యోగా ప్రదర్శనలు జరిగాయి. యోగాసనాలతో భారత సాయుధ దళాలు 'యోగా భారతమాల'ను సృష్టించాయి. 'యోగా సాగరమాల' పేరిట భారతదేశ తీర ప్రాంతాల్లోనూ యోగముద్రలు ప్రదర్శించారు.

క్షేత్ర స్థాయిలో పంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు వంటి 2,00,000 ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. తద్వారా, 'హర్ అంగన్ యోగా' కార్యక్రమాల ద్వారా గ్రామీణ భారతం అనుసంధానమైంది. ఐడీవై 2023 వేడుకల్లో 23.4 కోట్ల మంది పాల్గొన్నారని అంచనా వేశారు.

# రామోజీ రావు మృతి పట్ల ఎన్ఏజె ఘన నివాళులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ , పద్మ విభూషణ్,మీడియా లెజెండ్,పాత్రికేయ దిగ్గజం చెరుకూరి రామోజీరావు మృతికి

జాతీయ జర్నలిస్ట్ సంఘం (ఎన్.ఎ.జె), ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్‌లు సంయుక్తముగా సంతాపం తెలిపాయి. శనివారం తెల్లవారు జామున రామోజీ రావు మృతి చెందడంతో పలువురు జర్నలిస్ట్ లు తమ సంతాపం తెలిపారు..తెలుగు జర్నలిజంలో ఓ ప్రత్యేక ఒరవడి తో దినపత్రిక, ఎలక్ట్రానిక్ మీడియాను ప్రపంచ వ్యాప్తముగా నడిపిన ఘనత రామోజీరావుకు మాత్రమే దక్కుతుందని యూనియన్ జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు,





నగర అర్బన్ యూనిట్ అధ్యక్షులు పి. నారాయణ లు కొనియాడారు..రామోజీ ఆధ్వర్యంలో శిక్షణా తరగతుల ద్వారా ఎంతోమంది విద్యా వంతులను ఉత్తమ జర్నలిస్ట్ లు గా తయారు చేసారని వీరు పేర్కొన్నారు. పత్రికా రంగములో విశాఖ కేంద్రంగా టాబ్లాయిడ్ వ్యవస్థను ( మినీ ఎడిషన్ ) ను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు..కష్టపడి అంచలంచెలుగా జాతీయ స్థాయి లో పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారన్నారు. ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలకు బాసటగా నిలిచిన ఘనత కూడా ఆయన కే దక్కుతుందని గంట్ల శ్రీను బాబు కొనియాడారు... అటువంటి మహోన్నత వ్యక్తి రామోజీ రావు ఆత్మకు పవిత్ర శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులు కు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు.

## రామోజీరావుకి నివాళులు అర్పించిన టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రామోజీరావు కి నివాళులు అర్పించిన టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రామోజీరావు చిత్రపటానికి గండి బాబ్జి నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ఈ రోజు విచారకరం ఒక లెజెండ్ నిష్క్రమించారు.

ఎందరో కుటుంబాలకు ఉపాధి కల్పించిన వ్యక్తి ఆదర్శనియమైన వారు రామోజీరావు అని అన్నారు

వారి ఆకస్మిక మృతి కి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాము. అటువంటి వ్యక్తి మళ్ళీ మన రాష్ట్రంలో పుట్టాలి అని అన్నారు. కార్యక్రమంలో అనుబంధ సంస్థల అధ్యక్షులు జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అక్షర యోధుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీ రావు

### అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భారతీయ మీడియాలో విప్లవాత్మక మార్పు తెచ్చిన దార్శనికుడు అక్షర యోధుడు రామోజీ రావు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాను అని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ అన్నారు .అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారని తెలిశాక కోలుకొంటారని భావించాను. కానీ రామోజీ రావు ఇక లేరనే వార్త తీవ్ర ఆవేదన కలిగించింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

రామోజీరావు స్థాపించిన ఈనాడు పత్రిక భారతీయ పత్రికా రంగంలో పెను సంచలనమే. అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారు. ప్రజా పక్షం వహిస్తూ వాస్తవాలను వెల్లడిస్తూ, జన చైతన్యాన్ని కలిగించారు. వర్తమాన రాజకీయాలపై, పాలన తీరుతెన్నులపై నిష్కర్షగా వార్తలను అందించడమే కాకుండా ఆ వార్తలను ఉషోదయానికి ముందే పాఠకుడికి చేరేలా వ్యవస్థను ఏర్పాటు చేయడం శ్రీ రామోజీరావు గారి దక్షతను తెలియచేసింది. ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచారు. పత్రికాదిపతిగానే కాకుండా సినీ నిర్మాతగా, స్టూడియో నిర్వాహకులుగా, వ్యాపారవేత్తగా బహుముఖంగా విజయాలు సాదించారు. రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మాణంతో భారతీయ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ ను వేదిక గా చేశారు. మీడియా మొఘల్ రామోజీరావు అలుపెరుగని పోరాటం చేశారు. తను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు వెళ్ళడం ద్వారా ప్రజల్లో విశ్వసనీయత సాధించారు. అక్షర యోధుడు రామోజీ రావు అస్తమయం తెలుగు ప్రజలందరినీ కలచి వేస్తోంది. ఆయన స్ఫూర్తిని నేటి నవతరం పాత్రికేయులు అందిపుచ్చుకోవాలి. రామోజీరావు కుటుంబానికి వారి స్నేహితులుకు మరియు అసంఖ్యాక అభిమానులకు నా తరపున, భాజపా పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

# నాడు గెలిచినా - నేడు ఓడినా మీ వెంటే మీతోటే నిలుస్తాను

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అందరికీ అండగా నేనున్నా కేడర్ ఎవరూ ఆధైర్య పడాల్సిన పనిలేదు - ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారి గొంతుకై నిలుద్దాం - మాజీ శాసనసభ్యులు అలజంగి జోగరావు కొద్దినెలల్లోనే ప్రజా మద్దతుతో మళ్ళీ మన పార్టీకి పూర్వ స్థితినీ తీసుకు వద్దాం - పార్వతీపురం మండలం వైసిపి శ్రేణులకు దిశానిర్దేశం చేసిన మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు గత పాతికేల్లగా తాను ప్రజాక్షేత్రంలోనే ఉన్నానని ఇకపై కూడా ఉంటానని మీ అందరికీ తోడునీడగా నిలుస్తానని వైసిపి పార్టీ శ్రేణులకు భరోసాను ఇచ్చిన మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ఇటీవల విడుదలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధారణ ఎన్నికల ఫలితాలలో రాష్ట్ర స్థాయి నుంచి పార్వతీపురం నియోజకవర్గం మొదలు వైసిపి ఓటమిని చవిచూసినప్పటికీ కూడా త్వరగానే ఆబాధనుంచి తేరుకొని స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సారథ్యంలో నేడు పార్వతీపురం మండలం పరిధిలో గల వైసీపీ శ్రేణులు అందరితో కలిసి క్యాంప్ కార్యాలయంలో ఓటమికి గల కారణాలతో పాటు భవిష్యత్ కార్యాచరణ పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది.

సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనాకాలంలో మన శక్తికి మించి మన నియోజకవర్గ



ప్రజలందరికీ విశేష సేవలు అందించినప్పటికీ రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన వేవ్ లో మన నియోజకవర్గంలో కూడా ఓటమిని చవిచూడాల్సిన పరిస్థితి వచ్చిందని అయితే మనమందరం కూడా ప్రజా తీర్పుకు గౌరవం ఇస్తూ, మన వైపున నిలిచిన 60 వేల మంది ఓటర్లతో పాటు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత కూడా మనపై ఉన్నదని, మరికొద్ది నెలల్లోనే ప్రజల పక్షాన, వారి సమస్యలపై ప్రజా గొంతుకుగా నిలిచి పార్టీకి మళ్లీ పూర్వ స్థితికి తీసుకు వచ్చేందుకుగాను ప్రతి ఒక్కరం కూడా ధైర్యంగా నిల్చుని ముందుకు సాగాలని ఆయన పిలుపు ఇవ్వడం జరిగినది. అయితే ఇక్కడ ఎవరూ కూడా ఎటువంటి సందేహము లేకుండా, రెండవ ఆలోచన చేయకుండా మీరందరూ కూడా ఇదివరకు ఎలా అయితే మన గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు మీ మీ గ్రామాలలో జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలు అయితేనేమి, సమస్యల పరిష్కారం అయితేనేమి మన శక్తి మేరకు మనం శ్రమించి ముందుకు సాగడం జరుగుతుందని అందుకు తాను ఏప్పుడు మీ వెంటే ఉంటానని, తాను నియోజకవర్గాన్ని విడిచి ఇంకేక్కడికి వెళ్లే పరిస్థితి లేదని వారికి ఢంకాపదంగా తెలియజేస్తూ కొద్ది నెలల పాటు మనం వేచి చూసిన అనంతరం ఎక్కడైనా ప్రజా సమస్యలు తారస పడితే వారి పక్షాన మనం నిలిచి, మనతో కలిసి వచ్చిన వారితో ముందుకు సాగితే మళ్లీ మన పార్టీకి పూర్వస్థితికి తీసుకు వచ్చేందుకు ఎంతో సమయం పట్టదని ఆయన తెలిపారు. పార్టీ గెలిచినా ఓడిన తాను ఎప్పుడూ కూడా జగనన్నకు మద్దతుగా నిలిచి పార్టీకి ఒకసాధారణ కార్యకర్తలాగే పని చేస్తానని, నా ఇంజనీరింగ్ చదువు పూర్తి అయిన రెండు సంవత్సరాలు మాత్రమే ఉద్యోగం చేసి అనంతరం అప్పటినుంచి ఇప్పటివరకు కూడా గత 25 ఏళ్లకు పైగా ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ఎన్నో ఎత్తుపల్లాలను చవి చూసినప్పటికీ కూడా ఏనాడు ప్రజాక్షేత్రాన్ని విడిచిపోలేదని అలానే తాను 2014లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి తీవ్రంగా నష్టపోయినప్పటికీ కూడా ప్రజాక్షేత్రంలోనే ఉంటూ తదుపరి వైసీపీలో చేరిన అనంతరం ఆనాటి నుంచి నేటి వరకు కూడా విశ్రాంతి అన్నది లేకుండా ప్రజల పక్షాన నిలిచి శ్రమిస్తూనే ఉన్నానని ఇకపైన కూడా పార్టీ కోసం తానోక సాధారణ కార్యకర్తల పని చేస్తూ మీ అందరికీ అండదండగా నిలుస్తూ మన మందారం కూడా ప్రజల పక్షాన నిలిచి మళ్లీ మన పార్వతీపురం నియోజకవర్గంలో వైసీపీకి పూర్వస్థితికి తీసుకు వచ్చేంతరకు కూడా విశ్రమం అన్న పదం లేకుండా మేతొటే నిలిచి, మీ వెంటే ఉంటానని కేడర్ కు పూర్తిస్థాయి భరోసాను ఇస్తూ భవిష్యత్ కార్యాచరణపై కేడర్ కు మాజీ ఎమ్మెల్యే జోగారావు స్పష్టతను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, మండల సీనియర్ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామోజీరావు చిత్ర పేటానికి ఘన నివాళులర్పించిన వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పత్రికారంగంలో రారాజు జనసేన విశాఖ నగర అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ కార్యాలయంలో ఈనాడు సంస్థలు అధినేత రామోజీరావు సంతాప సభ నిర్వహించారు.

రామోజీ రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ప్రజలకి, ప్రభుత్వానికి వారధిగా వుంటూ గడిచిన యాభై సంవత్సరాల గా పత్రిక మీడియా రంగం లో తన దైన ముద్ర వేసుకున్న రామోజీ రావు మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందనీ అన్నారు.. పత్రికా రంగం తో పాటు వస్త్ర, చిట్స్, పచ్చళ్ళు రంగాలలో తనదైన ముద్ర వేసుకున్న రామోజీ రావు లేనీ లోటు తీర్చ లేనిదనీ విశాఖ సౌత్ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణా శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

## శ్రీ శ్రీ శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి సేవలో వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జ్ఞానాపురంలో కొలువుతీరిన శ్రీశ్రీశ్రీ ఎన్నిమాంబ అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖపట్నం అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు . ఎమ్మెల్యే గా విజయం సాధించి ఆలయానికి విచ్చేసిన వంశీకృష్ణ గారికి ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వంశీ గారు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి, భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించుటకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తో పాటు స్థానిక కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు అశ్రునివాళి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. ఎం.వి.పి.కాలనీలోని తన నివాసంలో శనివారం రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. రామోజీరావు భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఈ సందర్భంగా గంటా అన్నారు. పత్రిక భాష స్థానంలో సామాన్యుడికి అర్థమయ్యే వాడుక భాషలో వార్తలను అందించి అందరికీ చెరువయ్యారని తెలిపారు. రామోజీరావు మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో టిడిపి ఇంచార్జీ కోరాడ రాజబాబు, కొయ్య ప్రసాదరెడ్డి, గంటా నూకరాజు, 98 వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా కి విశేష స్పందన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ముస్లిం ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అక్కయ్య పాలెం షాదిఖానాలో ఉచిత మెగా జాబ్ మేళా జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ ముస్లిమ్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎకనామిక్ డెవలప్ మెంట్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ అల్ హజ్ రహమతుల్లాహ్ బేగ్, మాట్లాడుతూ, అభ్యర్థులకు ఆన్ లైన్ ఇంటర్వ్యూ నిర్వహించాం అన్నారు. పలు కంపెనీలలో పోస్టులు భర్తీ నిమిత్తం జాబ్ మేళా ఏర్పాటు చేశామని తెలిపారు.

అసోసియేషన్ ఆఫ్ ముస్లిం ప్రొఫెషనల్స్, విశాఖ ముస్లిమ్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎకనామిక్ డెవలప్ మెంట్ వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం అక్కయ్య పాలెం హైవే రోడ్డు లో గల అబుల్ కలాం అజాద్ షాది ఖానా లో మెగా జాబ్ మేళా నిర్వహించారు.

మెగా జాబ్ మేళాలి కు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో జోమాటో , కే ఎల్ గ్రూప్, ఐ ఎఫ్ బీ, అమెజాన్, తదితర కంపెనీలు పదో తరగతి నుంచి, ఇంటర్, డిగ్రీ, ఇతర అర్హతలు గల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పదవి రేసులో బోనెల.. మన్యం జిల్లా నుంచి ఛాన్స్

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** :పార్వతీపురం నుంచి ఎన్డీఏ కూటమి తరపున టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి 24,414 ఓట్ల అధిక్యతతో ఘన విజయం సాధించిన బోనెల విజయ చంద్రకు మంత్రిపదవిపై ఊహా గానాలు ఊపందుకుంటున్నాయి. ఎస్సీ కోటాలో అమాత్యయోగం కలగవచ్చు నన్న చర్చ నడుస్తోంది. తొలిప్రయ త్నంలోనే సమీప ప్రత్యర్థి సిటింగ్ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పై గెలుపు నమోదు చేసుకున్న విజయ చంద్ర పేరును టీడీపీ అధిష్ఠానం పరిశీలించే అవకాశముందని పరిశీల కులు భావిస్తున్నారు. కొన్నాళ్లుగా నిస్తేజంగా ఉన్న పార్వతీపురం టీడీపీలో విజయచంద్ర రాక కొత్త



ఉత్సాహాన్ని రగిలించింది. తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోయిన ఈయన, కూటమిలో మిగిలిన భాగస్వామ్యపక్షాలైన జనసేన, బీజేపీ నేతలు, శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగారు. ఆయా పార్టీలనుంచి ఓట్ల బదిలీ సజావుగా సాగేలా చూసుకున్నారు. టీడీపీ సీనియర్ నేతల సలహాలు సూచనలను పాటిస్తూ సూపర్ సిక్స్, కూటమి మేనిఫెస్టో వంటివాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. తనను ఆశీర్వదిస్తే నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేస్తానో అన్నది ప్రజలకు వివరించి వారి మన్ననలు పొందారు. గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. అను కున్నది సాధించారు. పార్వతీపురంలో టీడీపీ విజయం అసాధ్యమన్న వారి నోళ్ళను గెలుపుతో మూయించారు. అధిష్ఠానం వీటన్నింటినీ పరిగణనలోకి లోకి తీసుకొని మంత్రి వర్గంలో చోటు కల్పించే అవకాశాలు ఉన్నట్టు పరిశీలకులు భావిస్తున్నారు.

## జ్వరాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి



**పార్వతీపురం/ గుమ్మలక్ష్మీపురం, (విశాఖ సమాచారమ్):** జ్వరాల పై నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు ఆదేశించారు. మారుమూల గిరిజన గ్రామం ఎస్. కలిగొట్టులో వైద్య సిబ్బంది చేపట్టిన ఫీవర్ సర్వే, దోమల నియంత్రణ చర్యలను శుక్రవారం ఆయన పరిశీలించారు.అక్కడ జ్వర లక్షణాలతో ఉన్న వారికి మరియు కాంటాక్ట్ కు సేకరించిన రక్త పూతల స్లైడ్స్,ఆర్డిటి పరీక్షలు పరిశీలించారు. రక్త పూతలను తాడికొండ ఆరోగ్య కేంద్రానికి వెంటనే అందజేసి జ్వర నిర్ధారణ జరపాలని ఆదేశించారు. గ్రామంలో చికిత్స పొందుతున్న ఇద్దరు జ్వర పీడుతులను డిఎంఓ గృహ సందర్శన చేసి వారి ఆరోగ్య పరిశీలన చేశారు.అనంతరం గ్రామంలో చేపట్టిన దోమల నియంత్రణ చర్యలో బాగంగా దోమల లార్వా నిరోధక ఏఎల్ఓ స్ప్రేయింగ్ పరిశీలించారు.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. సకాలంలో జ్వరాలను గుర్తించాలని, నిరంతర పర్యవేక్షణ ఉంటూ ఎప్పటికప్పుడు దోమల నియంత్రణ చర్యలను చేపట్టాలన్నారు.అనంతరం భద్రగిరి, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ వైద్యులతో సమీక్షించారు.ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి,ప్రతీ రోజూ నిర్వహిస్తున్న జ్వర నిర్ధారణ పరీక్షలు అందులో మలేరియా గా గుర్తించిన వివరాలు పరిశీలించారు. అక్కడ మలేరియా లక్షణాలతో చికిత్స పొందుతన్న వారి ఆరోగ్య పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో విబిడి కన్సల్టెంట్ జి రామచంద్ర, సబ్ యూనిట్ అధికారి జె. మోహనరావు,సూపర్వైజర్ శ్రీనివాస్, ఎంటిఎస్ అప్పలనాయుడు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటు : రత్నాకర్

### డి.వి.ఆర్. కార్యాలయంలో రామోజీరావు సంతాప సభ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్, పత్రికారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన రామోజీరావు అనారోగ్యంతో మృతిచెందడం అందరిని తీవ్ర మనోవేదనకు గురిచేసిందని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ అన్నారు. గత కొంతకాలంగా శ్వాస కోశ వ్యాధితో తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ ఉదయం దేవుని సన్నిధికి చేరారని అన్నారు. పత్రికా రంగానికి ఆయన విశేష సేవలు అందించారని అన్నారు. ఆయన మృతికి తీవ్ర సంతాపం తెలుపుతూ దాడి రత్నాకర్ ఆధ్వర్యంలో స్థానిక డి.వి.ఆర్. కార్యాలయంలో శనివారం సంతాప సభ జరిగింది. ఆయన మృతికి సంతాపంగా తెదేపా కార్యకర్తలు, అభిమానులు కొద్దిసేపు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బొడ్డపాటి చినరాజారావు, వేగి దొరబాబు, యల్లపు శ్రీనివాస్, కోట్ని ఉమ, జెర్రిపోతుల ధర్మారావు, కటారి దేముడు, దొడ్డి రమణ, ఇంటి త్రినాథ్, ఆళ్ల ప్రవీణ్‌కుమార్, కాండ్రేగుల రవి, ఆడారి రవికుమార్, రేబాక ఇంద్ర కుమార్, నందవరపు కుమార్, రాము, నాగేశ్వరరావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు గొప్ప మానవతావాది : కొణతాల


**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు అకాల మరణం రాష్ట్రానికే కాకుండా దేశానికి తీరని లోటు అని మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. ఒక ప్రకటన శనివారం విడుదల చేస్తూ రామోజీరావు మరణం పట్ల ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీరావు గొప్ప మానవతావాదని కొనియాడారు.. దేశంలోతమకంటూ ఒక ప్రత్యేకతను సొంతం చేసుకున్న కొంతమంది ప్రముఖులలో ఆయన మొదటి స్థానంలో ఉంటారని అన్నారు.. ఈనాడు సంస్థతో పాటు రామోజీ ఫిలిం సిటీ.. శ్రీ సిటీ వంటి ఎన్నో సంస్థలను నెలకొల్పి వాటిని దేశంలోనే అగ్రగామి సంస్థలుగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. నైతిక విలువలకు కట్టుబడ్డ వ్యక్తి అన్నారు. ఏనాడు దిగజారి వ్యవహరించలేదని తన స్థానాన్ని చరిత్ర పుటల్లో సుస్థిరం చేసుకున్నారని కొనియాడారు. ఆయన జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. చరిత్ర ఉన్నంతవరకు ఆయనకంటూ ఒక ప్రత్యేక పేజీ ఉంటుందన్నారు. అటువంటి వ్యక్తులు అరుదని కొనియాడరు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన అభిమానులకు తన సానుభూతిని ఈ సందర్భంగా తెలియజేశారు..

## బండారుకు శుభాకాంక్షలు తెలిపిన రామచంద్ర రావు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కి తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు. ఆధ్వర్యంలో శనివారం వెన్నెలపాలెం బండారు స్వగృహం నందు కలిసి దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పైల సన్యాసినాయుడు, మహిళా నాయకురాలు గండి లక్ష్మి, ప్రొఫెసర్ బండారు రవికుమార్, పిల్లా జగదీష్ , రెడ్డి నాయుడు (మెకానిక్) మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామోజీరావుకి అశ్రునివాళి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీ రావు గారికి సినీ నిర్మాత ,ప్రముఖ రియల్టర్, ఉపకార్ ట్రస్ట్ అధినేత,తెలుగు దేశం నాయకులు, కంచర్ల అచ్యుత రావు నివాళులు అర్పించారు ఆరిలోవ ట్రస్ట్ ఆఫీసు దగ్గర రామోజీరావు గారి సంతాప సభ నిర్వహించారు. రామోజీ రావు గారు భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఈ సందర్భంగా కంచర్ల అన్నారు . రామోజీరావు గారి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు, యువకులు,మహిళలు, వివిధ సంఘాల నాయకులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

# సినిమా



## మహేష్- రాజమౌళి మూవీ రిలీజ్ తేదీ?





దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి భారతదేశంలోనే టాప్ డైరెక్టర్. అతడు ఏం చేసినా అది ఎప్పుడూ ప్రత్యేకమే. వరుస పాన్ ఇండియా బ్లాక్ బస్టర్లతో సంచలనం సృష్టిస్తున్న రాజమౌళి అపజయమెరుగని దర్శకుడిగా అందరినీ విస్మయానికి గురిచేస్తున్నాడు. ప్రస్తుతం మహేష్ బాబు హీరోగా తాను తెరకెక్కించనున్న తాజా సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు జక్కన్న. రాజమౌళి ప్రతిసారీ భారీ కాన్వాసుతో ముందుకు వస్తున్నాడు. అతడు తన షూటింగ్‌లను పూర్తి చేయడానికి సంవత్సరాలు పడుతుంది. భారీతనంతో నిండిన మేకింగ్ ప్రాసెస్ కాబట్టి సినిమాలు ఆలస్యం అవుతున్నాయి. అయితే రాజమౌళి ఈసారి ప్రీ ప్రొడక్షన్ పనులకే ఎక్కువ సమయం వెచ్చిస్తున్నాడని ప్రతి విషయంలో పిన్ టు పిన్ జాగ్రత్తలు తీసుకుంటున్నాడని సన్నిహిత సోర్స్ చెబుతోంది. ప్రీప్రొడక్షన్ పర్ఫెక్ట్ గా ఉంటే, షూటింగ్ పని ఈజీ అవుతుంది. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం, మహేష్ బాబు సినిమా 2027 మొదటి త్రైమాసికంలో విడుదల అవుతుంది. ఈలోపు కంగారు పడరు. ప్రతిదీ ప్రణాళిక ప్రకారం జరుగుతుంది. మహేష్ బాబు ఈ సినిమా కోసం ఇప్పటికే చాలా ప్రిపరేషన్ సాగిస్తున్న సంగతి తెలిసిందే. ఫిజికల్‌గా చాలా మార్పులు కనిపిస్తున్నాయి. లుక్ పూర్తిగా మారింది. హనుమంతుని స్ఫూర్తితో ఒక పాత్రను పోషించడానికి మహేష్ బాబు బలమైన శరీరాకృతిని నిర్మించే పనిలో ఉన్నాడు. ఈ చిత్రం జంగిల్ డ్రామా థ్రిల్లర్‌గా ఉంటుందని .. భీకరమైన పోరాటాలు ఉంటాయని, మహేష్ పాత్ర లార్జర్ దేన్ లైఫ్ తరహాలో ఉంటుందని అందుకే ఈ పరివర్తన పాత్రకు కీలకమని తెలుస్తోంది. ఈ చిత్రం పౌరాణిక అంశాలను మేళవిస్తూ అడ్వెంచర్ అంశాల సమ్మేళనంగా ఉంటుందని ప్రత్యేకమైన సినిమాటిక్ అనుభూతిని అందిస్తుందని చెబుతున్నారు.

## కల్కి ట్రైలర్.. ముందున్న టార్గెట్స్ ఇవే..



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ కల్కి 2898ఏడీ. ఈ సినిమా జూన్ 27న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ గా రిలీజ్ అవుతోంది. ఇప్పటికే మూవీ ప్రమోషన్స్ స్టార్ట్ అయ్యాయి. దేశ వ్యాప్తంగా కల్కి చిత్రంపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇప్పటికే కల్కి నుంచి రిలీజ్ అయిన ప్రమోషన్ వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సినిమాకి హైప్ తీసుకొచ్చాయి. ఈ సినిమా ద్వారా భారీ కలెక్షన్స్‌ని చిత్ర యూనిట్ ఎక్స్ పెక్ట్ చేస్తోంది. ఇండియన్ ఫస్ట్ ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్ మూవీగా కల్కి 2898ఏడీ రాబోతోంది. ఈ కారణంగా మూవీపైన నెక్స్ట్ లెవల్ హైప్ ఉంది. నాగ్ అశ్విన్ టేకింగ్, కంటెంట్ ప్రెజెంటేషన్ ఎలా ఉంటుందో చూడాలనే క్యూరియాసిటీ పబ్లిక్ లో ఉంది. ఇదిలా ఉంటే ఈ మూవీ ట్రైలర్ జూన్ 10న రిలీజ్ కాబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. డైరెక్ట్ గా థియేటర్స్ లోనే ట్రైలర్ ని రిలీజ్ చేయడానికి ప్లానింగ్ జరుగుతోంది. ఈ ట్రైలర్ కచ్చితంగా వండర్స్ క్రియేట్ చేస్తుందని చిత్ర యూనిట్ కాన్ఫిడెంట్ గా ఉంది. కల్కి 2898ఏడీ ట్రైలర్ ముందు చాలా రికార్డ్స్ బ్రేక్ కావడానికి రెడీగా ఉన్నాయి. వీటిలో ముందుగా చూసుకుంటే టాలీవుడ్ లో ఫాస్టెస్ట్ 1 లక్ష లైక్స్ సాధించే ట్రైలర్ గా ప్రభాస్ సలార్ మూవీ ఉంది. మూడు నిముషాల్లో లక్ష లైక్స్‌ని ఈ ట్రైలర్ అందుకుంది. తరువాత పవర్ స్టార్ భీమ్లా నాయక్ 4 నిమిషాల్లో లక్ష లైక్స్ అందుకుంది. దీనిని కల్కి బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. 24 గంటల్లో హైయెస్ట్ వ్యూస్ అందుకున్న టాలీవుడ్ మూవీ ట్రైలర్ గా గుంటూరు కారం నిలిచింది. ఈ ట్రైలర్ 37.68 మిలియన్ వ్యూస్ సొంతం చేసుకుంది. రెండో స్థానంలో ప్రభాస్ సలార్ 32.58 మిలియన్ వ్యూస్ తో ఉంది. సౌత్ రికార్డ్స్ పరంగా చూసుకున్న ఈ సినిమా ట్రైలర్స్ టాప్‌లో ఉన్నాయి. వీటిని కల్కి2898 ఏడీ బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. అలా లైక్స్ పరంగా చూసుకుంటే టాలీవుడ్ లో 24 గంటల్లో హైయెస్ట్ లైక్స్ ఆర్ఆర్ఆర్ సొంతం చేసుకుంది. ఈ చిత్రానికి 1.24 మిలియన్ లైక్స్ వచ్చాయి. సౌత్ పరంగా చూసుకుంటే లియో మూవీ టాప్ లో ఉంది. ఈ సినిమాకి 2.64 మిలియన్ లైక్స్ వచ్చాయి. ఈ రెండు రికార్డ్స్ లో కల్కి దేనిని బ్రేక్ చేస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. లైక్స్ పరంగా టాలీవుడ్ లో సెకండ్ ప్లేస్ లో 1.23 మిలియన్ వ్యూస్ తో సలార్ చిత్రమే ఉంది. ఈ రికార్డ్స్ ని బ్రేక్ చేస్తే మాత్రం కల్కి 2898ఏడీ మూవీ కచ్చితంగా ఎక్కువ మందికి రీచ్ అయ్యిందని ఒప్పుకోవచ్చు.

## మనమే.. బాక్సాఫీస్ టార్గెట్ ఎంత?



యంగ్ హీరో శర్వానంద్ మనమే ఈ రోజు థియేటర్స్ లోకి వస్తోంది. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో ఈ సినిమా తెరకెక్కింది. అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ అండ్ ఎమోషనల్ ఎంటర్టైనర్ గా ఈ సినిమా సిద్ధమైంది. మూవీ ట్రైలర్ కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. క్లీన్ ఎంటర్టైన్మెంట్ గా ఈ మూవీ కథాంశం ఉండబోతోందని ట్రైలర్ తో అర్ధమైంది. ఈ రోజు రిలీజ్ అవుతోన్న సినిమాలలో మంచి బజ్ ఉన్న మూవీ అంటే మనమే అని చెప్పాలి. శర్వానంద్ రెండేళ్ల క్రితం ఒకే ఒక జీవితం మూవీతో హిట్ అందుకున్నారు. ఆ చిత్రానికి ముందు వరుసగా ఫ్లాప్ లని శర్వానంద్ సొంతం చేసుకున్నారు. మూడేళ్ళ క్రితం శ్రీకారం సినిమా అతనికి చివరిగా వచ్చిన డిజాస్టర్. ఆ సినిమా పాజిటివ్ వైబ్ తోనే థియేటర్స్ లోకి వచ్చింది. ఏకంగా 4 కోట్ల వరకు మొదటి రోజు కలెక్షన్స్ ని సాధించింది. అయితే కంటెంట్ బాగున్న ప్రేక్షకులకి ఆశించిన స్థాయిలో కనెక్ట్ కాలేదు. తరువాత వచ్చిన ఒకే ఒక జీవితం సినిమా మొదటి రోజు కేవలం 75 లక్షలు మాత్రమే కలెక్ట్ చేసింది. హిట్ టాక్ రావడంతో తరువాత కలెక్షన్స్ పెరిగాయి. రెండేళ్ల నుంచి శర్వానంద్ సినిమాల పరంగా యాక్టివ్ లేరు. మనమే మూవీ రిలీజ్ కూడా సడెన్ గా ఎనౌన్స్ చేశారు. గతం వారం, 10 రోజుల నుంచి మాత్రమే మనమే సినిమా ప్రమోషన్స్ పై చిత్ర యూనిట్ ఫోకస్ చేసింది. ట్రైలర్ కి ఆడియన్స్ బాగానే కనెక్ట్ అయిన ప్రస్తుతం ఏ మేరకు ప్రేక్షకులు ఈ సినిమా చూడటానికి థియేటర్స్ కి వస్తారనేది వేచి చూడాలి. చిత్ర యూనిట్ అయితే మొదటి రోజు 2.5 కోట్ల గ్రాస్ ని అందుకునే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. నిజంగానే ఆ లెవల్ లో ఓపెనింగ్ డే కలెక్షన్స్ అందుకుంటే సినిమా పబ్లిక్ లోకి స్ట్రాంగ్ గా వెళ్ళినట్లే. శ్రీరామ్ ఆదిత్య ఈ కథని రియలిస్టిక్ సంఘటనల స్ఫూర్తితో రియాలిటీకి దగ్గరగా ఉండేలా సిద్ధం చేశారు. ఇక ఈ సినిమా వరల్డ్ వైడ్ గా 11.50 కోట్ల రేంజ్ లో ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది. బాక్సాఫీస్ వద్ద 12 కోట్ల షేర్ అందుకుంటేనే బ్రేక్ ఈవెన్ అయినట్లు లెక్క. ఇక ఇప్పుడు శర్వా ఆ టార్గెట్ ను ఎంత త్వరగా ఫినిష్ చేస్తాడో చూడాలి. యూత్ తో కనెక్ట్ అయ్యే లవ్ అండ్ కామెడీ ఎలిమెంట్స్ ఈ చిత్రంలో బలంగా ఉన్నాయని ట్రైలర్ తో స్పష్టం అయ్యింది. అలాగే ఫ్యామిలీ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యే ఎమోషనల్ డ్రామా కూడా ఈ సినిమాలో ఉందని సినీ విశ్లేషకుల నుంచి వినిపిస్తోన్న మాట. మరి ఈ మూవీ ఏ స్థాయిలో పబ్లిక్ కి కనెక్ట్ అవుతుందనేది చూడాలి.

## మ్యారీడ్ బ్యూటీ స్టన్నింగ్ లుక్ వైరల్



దివ్య ఖోస్లా కుమార్ తాజా చిత్రం 'సావి' ప్రస్తుతం థియేటర్లలో ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ఈ చిత్రం విజయం గురించి చర్చ సాగుతుండగానే.. దివ్య ఖోస్లా కుమార్ ఇన్‌స్టాలో వేవ్స్ క్రియేట్ చేస్తోంది. దివ్య తాజా ఫోటోషూట్ ఇంటర్నెట్‌ని షేక్ చేస్తోంది. ప్రఖ్యాత గ్రాజియా మ్యాగజైన్ కవర్ పేజీ కోసం దివ్య ఖోస్లా కుమార్ ఇచ్చిన ఫోజులు గుబులు రేపుతున్నాయి. దివ్య ఖోస్లా స్వతహాగానే గట్స్ అండ్ డేరింగ్ గాళ్. దానికి తగ్గట్టుగానే తాజా ఫోటోషూట్ లో స్ట్రైకింగ్ ఫోజులతో కట్టి పడేస్తోంది. దివ్యా సొగసైన శైలిని అందంగా ఎలివేట్ చేయడంలో ఫోటోగ్రఫీ పనితనాన్ని ప్రశంసించి తీరాలి. దివ్య అద్భుతమైన ఫ్లోరల్ ఫ్రాకు ధరించిన స్టిల్.. దానికి పూర్తి భిన్నంగా మరో రెండు రకాల డిజైనర్ దుస్తుల్లోను దివ్య అందంగా కనిపించింది. ఇందులో తూనీగ తరహాలో దివ్య స్పెషల్ లుక్ కూడా ఎంతో ఇంప్రెస్సివ్ గా కనిపిస్తోంది. మేకప్ ఆర్టిస్ట్ శ్రద్ధా నాయక్, హెయిర్‌స్టైలిస్ట్ నికితా మీననే దివ్య స్టైలింగ్ కి అదనపు ఎలివేషన్ ఇచ్చారు. తాజా ఫోటోషూట్ నుంచి అందమైన డిజైనర్ ఫోటోలపై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతి స్నాప్ వెనుక ఉన్న కళాత్మక ప్రయత్నాన్ని అభినందిస్తూ లైక్ లు, వ్యాఖ్యలతో పోస్ట్‌ను నింపారు. అభినయ్ డియో దర్శకత్వం వహించిన 'సావి' చిత్రంలో దివ్యా ఖోస్లా కుమార్ ప్రధాన పాత్రలో నటించారు.

అనిల్ కపూర్, హర్షవర్ధన్ రాణే తదితరులు నటించారు. విశే ష్ ఫిల్మ్స్ - టీ-సిరీస్ ఫిల్మ్స్ పతాకాలపై ముఖే ష్ భట్, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. విశాల్ మిశ్రా, జావేద్-మోహిసిన్, పియూష్ శంకర్, అర్కాదీప్ కర్మకర్ ఈ చిత్రానికి స్వరకర్తలు. చిన్మే సలాస్కర్ సినిమాటోగ్రఫీ అందించారు. షాన్ మొహమ్మద్ ఈ చిత్రానికి ఎడిటింగ్ అందిస్తున్నారు. దివ్య ఖోస్లా కుమార్ ప్రముఖ నిర్మాత, టీ సిరీస్ అధినేత భూషణ్ కుమార్ సతీమణి అన్న సంగతి తెలిసిందే. పలు తెలుగు చిత్రాల్లోను దివ్య నటించారు.

## ఈసారి మరో ప్రయోగంతో విశ్వక్!



యంగ్ హీరో విశ్వక్ సేన్.. 2024లో అప్పుడే రెండు చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేశారు. మార్చిలో గామి మూవీతో.. ఇటీవల ఎన్నికలు అయ్యాక గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రంతో సందడి చేశారు. అయితే ఎవరూ చేయడానికి అంగీకరించిన రోల్ ను ఒప్పుకుని.. గామిలో అఘోర శంకర్‌గా కనిపించారు. తన యాక్టింగ్ తో పెద్ద ఎత్తున సినీ ప్రియులతో పాటు విమర్శకుల ప్రశంసలు కూడా అందుకున్నారు టాలీవుడ్ మాస్ కా దాస్. ఇక రీసెంట్ గా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో లంకల రత్న పాత్రలో అదరగొట్టారు విశ్వక్. మాస్ యాక్షన్‌తో వేరే లెవల్‌లో నటించారు. గత సినిమాలకు పూర్తి భిన్నంగా ఈ మూవీలో ఫుల్ మాసీగా కనిపించారు. అదిరిపోయే ఎనర్జీ తో ఎలాంటి క్యారెక్టర్‌నైనా హై ఇంటెన్స్ గా స్క్రీన్ పై ప్రజెంట్ చేయగలనని మరోసారి ప్రూవ్ చేసుకున్నారు. చెప్పాలంటే.. ఆ రోల్‌లో ఆయనను తప్ప మరొకరిని ఊహించుకోలేనంతగా క్యారెక్టర్‌ను పూర్తిగా ఓన్ చేసుకున్నారు విశ్వక్ సేన్. ఇదంతా పక్కన పెడితే.. ప్రస్తుతం విశ్వక్ చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. కొన్ని నెలల క్రితం ఆయన పుట్టిన రోజు సందర్భంగా రెండు చిత్రాల షూటింగ్‌ను ప్రారంభించారు. అందులో ఒకటి మెకానిక్ రాకీ కాగా.. మరొకటి లైలా. అయితే కెరీర్ లో తొలిసారి లైలా సినిమాలో లేడీ గెటప్ లో కనిపించనున్నారు. ఈ విషయాన్ని విశ్వక్ సేన్ కొన్ని నెలల క్రితం తెలిపారు. సినిమాలో సెకండాఫ్ లో లైలాగా సందడి చేయనున్నట్లు వెల్లడించారు. ఇక మేకర్స్ కొన్ని నెలల క్రితం.. రిలీజ్ చేసిన లైలా టైటిల్ వీడియో మంచి రెస్పాన్స్ అందుకుంది. లేడీస్ వాడే అద్దం, లిప్ స్టిక్, ఐ లైనర్, మేకప్ కిట్, ఫ్లవర్స్ వంటి వస్తువులను వాటిని చూపిస్తూ లైలా ప్రపంచాన్ని పరిచయం చేశారు మేకర్స్. ఈ సినిమాకు రామ్ నారాయణ్.. దర్శకత్వం వహిస్తుండగా.. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. సరికొత్త కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమాకు తనిష్క్ బగ్చీ సంగీతం అందిస్తున్నారు. మొత్తానికి ఈ సినిమాతో విశ్వక్ సేన్ మరో ప్రయోగం చేస్తున్నారనే చెప్పాలి. రిజల్ట్ తో సంబంధం లేకుండా ప్రయోగాత్మక చిత్రాలు చేసిన హీరోల జాబితాలో విశ్వక్ కచ్చితంగా ఫస్ట్ ప్లేస్ లో ఉంటారు. కెరీర్ స్టార్టింగ్ నుంచి రకరకాల జోనర్లలో చిత్రాలు చేస్తూ సినీ ప్రియులను అలరిస్తున్నారు. క్రమంగా ఇండస్ట్రీలో తన మార్కెట్ ను పెంచుకుంటూ దూసుకుపోతున్నారు. మరి ఈ ప్రయోగంతో ఎలాంటి హిట్ అందుకుంటారో విశ్వక్!

# 10న బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణబాలకృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన గవరపాలెం శ్రీ పరమేశ్వరి పార్క్ జంక్షన్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రముఖ చలనచిత్రం నటులు, హిందూపూర్ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షుడు పాలిమేర నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమానికి అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ మాజీ జిల్లా అధ్యక్షులు డైట్ విద్యాసంస్థల అధిపతి దాడి రత్నాకర్ పాల్గొంటున్నారని, పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు పాలిమేర నాయుడు ఈరోజు పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన ఫ్యాన్స్ సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్ల గణేష్ కుప్పిలి జగన్ బోడి వెంకటరావు సూరిశెట్టి శివ బుద్ధ భువనేశ్వరరావు దాడి రామ గోవిందా బుద్ధ విశ్వనాథం బుద్ధ లక్ష్మి అప్పారావు చదరం శివ అప్పారావు వేగి కృష్ణ సాలాపు నాయుడు యలమంచిలి బంగారు రాజు దాడి రామ అప్పారావు వానపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి నట శిక్షణా శిబిరం ముగింపు
## ఉత్సవంలో లీడర్ సంపాదకులు వీవీ రమణమూర్తి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నాటక రంగానికి ఇక్కడ చిన్న చూపు అన్న మాట నిజమే అని, కాని ప్రపంచంలో నాటక రంగం అగ్రస్థానంలో ఉందని లీడర్ సంపాదకులు, రైటర్స్ అకాడమీ చైర్మన్ వీ.వి రమణమూర్తి అన్నారు. నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టి ఎస్ ఆర్ కాంప్లెక్స్ లోని రంగ సాయి నాటక గ్రంథాలయంలో శనివారం జరిగిన బాల బాలికల వేసవి నటశిక్షణా శిబిరం ముగింపు ఉత్సవానికి ఆయన ఆత్మీయ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క రాష్ట్రం కర్ణాటకలో నాటక థియేటర్లు ఉన్నాయని, నాటకం చూడడానికి టికెట్టు రూ.200 ఉంటుందని తెలిపారు. ప్రారంభానికి ముందుగానే టికెట్లు అమ్ముడు అయిపోతాయన్నారు. అక్కడి ప్రభుత్వం కూడా నాటక రంగానికి మంచి గుర్తింపు ఇస్తుందన్నారు. అక్కడ పిల్లలకి నాటకానికి సంబంధించి పాఠశాలలోని క్లాసులలో ఒక తరగతి ఉంటుందని తెలిపారు. అది ఏపీలో లేకపోవడం దురదృష్టకరమన్నారు. తమ మనవడు రీయాన్స్ ఈ శిక్షణ శిబిరంలో చేరి దుర్యోధనుడి పాత్ర వేసి అభినందనలు అందుకున్నారన్నారని ఆనందం వ్యక్తం చేశారు. నేడు ఇక్కడ కూడా నాటక రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీలోని ఆడిటోరియంలో ఇప్పటికీ కూడా నాటకాలు జరుగుతూ ఉంటాయని, టికెట్లు కొనుక్కొని ప్రేక్షకులు ఆసక్తితో వీక్షిస్తారన్నారు. ముఖ్యంగా నాటకాలను చూడడానికి యువత వస్తుంటారని చెప్పారు. ఆ నాటకాల్లో సామాజిక సందేశం ఉంటుందన్నారు. నాటకాల ద్వారా ఎన్నో జీవిత పాఠాలు నేర్చుకోవచ్చన్నారు. శ్రీదేవి, రోజారమణి వంటి వారు నాటకాలు వేసి బాల నటులుగానే సినిమా రంగంలోకి వచ్చారని గుర్తు చేశారు. నటులు దర్శకులు నవరసమూర్తి టాలెంటెడ్ వ్యక్తి అని, 20 మంది బాలలను కళాకారులుగా శిక్షణ ఇచ్చారని, మరింత మందిని తీర్చిదిద్దాలని, అందుకు రైటర్స్ అకాడమీ సహాయ సహకారం అందిస్తుందన్నారు. ఈ ఐదేళ్లలో కరోనా ప్రభావం, ప్రభుత్వ తీరు వల్ల నాటక రంగానికి ఆదరణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి శ్రీకృష్ణదేవరాయలని నేడు మర్చిపోయిన, అష్ట దిగ్గజాలు పదిలంగా ఉన్నాయన్నారు.

ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు కుప్పిలి వెంకటేశ్వరరావు కుమారుడు ఏయూ రంగస్థల విభాగ పూర్వపు అధ్యాపకులు ప్రసాద్ మాట్లాడుతూ కన్యాశుల్కంలో ఎనిమిదో ఏట నటించానని గుర్తు చేసుకున్నారు. పిల్లలకు నాటక రంగంలో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. వారిని కళాకారులుగా తీర్చిదిద్దడం గర్వించదగ్గ విషయం అన్నారు. నవరస మూర్తి, బాదంగీర్ సాయి కళా రంగానికి చేస్తున్న సేవలను కొనియాడారు. అలాగే కళాకారులను నాటక రంగాన్ని పోషిస్తూ ప్రోత్సహిస్తున్న లీడర్ రమణమూర్తిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. పిల్లలందరూ కళా రంగంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. రంగస్థలం నటులు దర్శకులు కవి ప్రసాద్ మాట్లాడుతూ చిన్నారులను బాల నటులుగా తీర్చిదిద్దడంలో నవరస మూర్తి కృషి మరువలేనిది అన్నారు. ఆంధ్రాబ్యాంక్ సుబ్రహ్మణ్యం శిక్షణ పొందిన బాల నటులను రంగసాయి నాటక గ్రంథాలయం వ్యవస్థాపకుడు బాదంగీర్ సాయిని అభినందించారు.

**ఆకట్టుకున్న చిన్నారి రియాన్స్ అభినయం...**

చిన్నారి రియాన్స్ దుర్యోధనుని ఏకపాత్ర అభినయం అందరినీ అలరించింది. పాత్రలో లీనమవుతూ పిట్ట కొంచెం కూత ఘనం అన్న చందంగా రియాన్స్ డైలాగ్స్ పలుకుతూ దుర్యోధనుని హావ భావాలను ప్రదర్శించాడు. నిజంగా దుర్యోధనుడే తమ ముందుకు వచ్చారా అన్న ఫీలింగ్ వీక్షకులకు రియాన్స్ కలిగించాడు. చిన్నారి ఆది డైనోసార్ నడక, పిల్లి మొగ్గలతో నవరసాలు చేసి అలరించాడు. అలాగే కృష్ణుడు పాత్రలో కార్తికేయ, శకుని పాత్రలో రీమా, ద్రౌపది పాత్రలో నేహ, కీచకుని పాత్రలో ఎన్ విష్ణు, వాత్యాయని, వివిధ పాత్రల అభినయాన్ని బాలలు గాయత్రి, జయంతి, ఎన్టీ శ్రీనివాస్ కుమార్, ధనుష్, పివి రాజు, నిత్యశ్రీ, ఎస్ వి ఎన్ శ్రీరామ్, శ్రీకాంత్, యశ్వంత్, సౌమ్య, తనిష్క ప్రదర్శించారు.

అనంతరం రైటర్స్ అకాడమీ చైర్మన్ రమణమూర్తి, అతిథులు కలిసి నవరస మూర్తి, రామ జోగారావు, బాలలను ఘనంగా సత్కరించారు. ప్రముఖ పాత్రికేయులు ఎన్ నాగేశ్వరరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో హేమ, కుమారి హర్షిని, శ్రీకాంత్, తేజ, దుర్గా రావు, జమ్మా చిన్న బాబు, వియ్యపు రామకృష్ణ, ఇమంది ఈశ్వర రావు, గాజువాక నూకరాజు మరియు పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు.






# బహుముఖ ప్రజ్ఞాశాలి ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** తెలుగు ప్రజలుకు ఈనాడు, ఈటీవీ ప్రసారాలు, అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారు.

అక్షర యోధుడు రామోజీ రావు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాను. రామోజీ రావు ఇక లేరనే వార్త ఆవేదన కలిగించింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. అని చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికుమార్ పెనుమాక అన్నారు, శనివారం ట్రస్ట్ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీరావు స్థాపించిన ఈనాడు పత్రిక భారతీయ పత్రికా రంగంలో పెను సంచలనం సృష్టించినారు, అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారు అని తెలిపారు, ఈనాడు ప్రజా పక్షం వహిస్తూ వాస్తవాలను వెల్లడిస్తూ, జన చైతన్యాన్ని కలిగించారు. వర్తమాన రాజకీయాలపై, పాలన తీరుతెన్నులపై నిష్కర్షగా వార్తలను అందించడమే కాదు ఈనాడు, వాస్తవ కథనాలను ఆ వార్తలను ఉషోదయానికి ముందే పాఠకుడికి చేరేలా వ్యవస్థను ఏర్పాటు చేయడం రామోజీరావు దక్షతను తెలియచేసింది. ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచారు. పత్రికాధిపతిగానే కాకుండా సినీ నిర్మాతగా, స్టూడియో నిర్వాహకులుగా, వ్యాపారవేత్తగా బహుముఖంగా విజయాలు సాధించారు. రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మాణంతో భారతీయ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ ను వేదికగా చేశారు. మీడియా మొఘల్ గా రామోజీరావు గారు అలుపెరుగని పోరాటం చేశారు. తను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు వెళ్ళడం ద్వారా ప్రజల్లో విశ్వసనీయత సాధించారు. అక్షర యోధుడు రామోజీ రావు అస్తమయం తెలుగు ప్రజలందరినీ కలచి వేస్తోంది. ఆయన అని తెలిపారు, స్ఫూర్తిని నవతరం పాత్రికేయులు అందిపుచ్చుకోవాలసిన అవసరం ఉంది. రామోజీరావు గారి కుటుంబానికి నా తరపున, పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాము. ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారు.

రామోజీరావు స్థాపించిన ఈనాడు పత్రిక భారతీయ పత్రికా రంగంలో పెను సంచలనమే. అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారు. ప్రజా పక్షం వహిస్తూ వాస్తవాలను వెల్లడిస్తూ, జన చైతన్యాన్ని కలిగించారు. నాడు దూరదర్శన్ కి బదులుగా ఈ టీవీని తెలుగు ప్రజలకు అందించారు, అన్ని భాషలు లో ఈ టీవీని ప్రసారాలు ద్వారా ప్రజలు కు చేరువ చేశారు, ఆయన తను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు వెళ్ళడం ద్వారా ప్రజల్లో విశ్వసనీయత సాధించారు. అక్షర యోధుడు రామోజీ రావు అస్తమయం తెలుగు ప్రజలందరినీ కలచి వేస్తోంది. ఆయన స్ఫూర్తిని నవతరం పాత్రికేయులు అందిపుచ్చుకోవాలి. రామోజీరావు కుటుంబానికి మా తరపున, పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాము, ఆయన మరణం తెలుగు రాష్ట్రాల ప్రజలు కు తీరని లోటు.

# చిరుధాన్యాలతో ప్రధాని మోదీ చిత్రపటం

భారతదేశ ప్రదానిగా మూడో పర్యాయం నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో విశాఖకు చెందిన చిత్రకారుడు మోకా విజయ్ కుమార్ ఒక వైవిధ్యమైన చిత్రపటాన్ని తీర్చిదిద్దారు. చిరుధాన్యాలను ఉపయోగించి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఎంతో కళాత్మకంగా తయారు చేశారు. ఆదివారం దేశ ప్రధానిగా మూడవ పర్యాయం నరేంద్ర మోదీ పదవి బాధ్యతలను చేపట్టనున్నారు. దీన్ని పురస్కరించుకొని చిరుధాన్యాలతో చత్రపతి శివాజీ, నరేంద్ర మోదీల ముఖ చిత్రాలను సహజ సిద్ధంగా కళాత్మకంగా తీర్చిదిద్దారు. దేశానికి గర్వకారణం గా నిలుస్తున్న మోడీని ప్రశంసిస్తూ ఈ చిత్రాన్ని ఎంతో శ్రమకోర్చి తీర్చిదిద్దారు.



# నేడు సత్తమ్మతల్లి పండుగ
## ఏడు గ్రామాల పొలిమేర దేవతగా ఖ్యాతి - ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు

**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** సింహాద్రినాధుడు సోదరి, ఏడు గ్రామాల ప్రజల పొలిమేర దేవతగా విరాజిల్లుతున్న శ్రీ సత్తమ్మతల్లి (మరిడిమాంబ) అమ్మవారి పండుగను ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు.ప్రతీ రెండేళ్లకు నిర్వహించే ఈ పండుగను పలు గ్రామాల ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఆరోజు తెల్లవారు జామున సుప్రభాత సేవతో అమ్మవారిని మేల్కొలిపి ఆరాధన గావించను న్నారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తారు. ఇక మధ్యాహ్నం అడవివరం నుంచి గ్రామస్తులంతా అమ్మవారి ప్రతిమను భారీ ఊరేగింపు నడుమ ఇక్కడ ఆలయం వద్దకు తీసుకువస్తారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని పసుపు , కుంకమలు సమర్పించనున్నారు. ఈ నేపథ్యంలోనే భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ అభివృద్ధి కమిటీ చేపట్టింది. కమిటీ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షులు పి.వెంకటరావు, ఉపాధ్యక్షులు గంట్ల కనకరాజు, సంయుక్త కార్యదర్శి బలిరెడ్డి శ్రీనివాసరావులు ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. ఆ రోజు ప్రత్యేక అలంకరణలు గావించనున్నారు. వివిధ రకాల పుష్పాలుతో అమ్మవారిని శోభాయమానంగా తీర్చిదిద్దనున్నారు. ప్రధాన ఆలయానికి విద్యుత్ దీపాలంకరణ చేశారు. భక్తులకు రోజంతా ప్రసాద వితరణ జరిపించనున్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో భక్తులకు మజ్జిగ, మంచీనిరు, ఇతర ఏర్పాట్లు చేస్తున్నారు. కావున భక్తులందరూ పొలిమేర దేవతను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేస్తోంది.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.ravi kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారు మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.